http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 3 సెప్టెంబర్ 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## బీఎల్ఓలు ప్రజాస్వామ్యానికి పిల్లర్లు

- మన ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకం
- భారత ఎన్నికల ప్రక్రియ ప్రపంచంలోనే అత్యంత పారదర్శకమైనది
- “భారత ఎన్నికల వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడడం నాకు గొప్ప అనుభూతిని ఇచ్చింది
- వీరు ఉత్సాహవంతులు, చురుకైనవారు, అలసట ఎరగకుండా పనిచేస్తారు
- భారతదేశంలో ఓటర్ల జాబితాను ఈ బూత్ స్థాయి అధికారులు తయారు చేస్తారు.
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు




ఇది సహాయం కాదు

## నైతిక బాధ్యత వహించాల్సిందే

- భారత్, చైనా, అమెరికా నుంచి పరిహారం డిమాండ్ చేస్తున్న నేపాల్
- భారత్, అమెరికా, చైనా నుంచి వాతావరణ నష్టాలకు పరిహారం కోరుతున్న నేపాల్
- సహాయం కాదు నైతిక, చట్టపరమైన బాధ్యత అని విదేశాంగ మంత్రి వ్యాఖ్యలు
- వరదల్లో 1000 దాటిన మృతుల సంఖ్య

# తెగని పంచాయితీ!



- హైకమాండ్ నిర్ణయంపై తీవ్ర ఉత్కంఠ
- ఢిల్లీలో రోజంతా భేటీల మీద భేటీలు
- తొలుత మహేశ్‌గౌడ్, మీనాక్షితో కేసీ వేణుగోపాల్ సమావేశం
- సుస్మిత వ్యాఖ్యలతో ప్రభుత్వం, పార్టీలో గందరగోళం నెలకొందన్న పీసీసీ చీఫ్...
- అనంతరం సీఎంతో కలిసి ఖర్గే వద్దకు వెళ్లిన నేతలు
- సురేఖను కేబినెట్ నుంచి తప్పించాలన్న రేవంత్, మహేశ్!
- అందరూ వెళ్లిపోయాక ఏఐసీసీ అధ్యక్షుడితో సురేఖ భేటీ
- తాజా పరిణామాలు, సీఎం కుటుంబ సభ్యుల అవినీతి, భూకబ్జాలు తదితర అంశాలపై నివేదిక!
- మీనాక్షితోనూ భేటీ.. తనను మంత్రివర్గంలో కొనసాగించాలని వినతి
- సురేఖ మీడియాతో మాట్లాడిన తర్వాత ఖర్గేతో మళ్లీ రేవంత్ భేటీ

న్యూఢిల్లీ

తెలంగాణ మంత్రి కొండా సురేఖ వ్యవహారం ఢిల్లీ వేదికగా మరింత ముదిరింది. వివాదం అధిష్టానం వద్దకు చేరినా బుధవారం ఏమీ తేల్లేదు. సురేఖపై చర్యలు తీసుకునేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వర్గం తీవ్రంగా ప్రయత్నిస్తుండగా..మరోవైపు సురేఖ కూడా తన వాదన గట్టిగా విన్పించారు. పైగా హైకమాండ్ పెద్దలతో భేటీ తర్వాత కూడా ఏమాత్రం తగ్గనట్టుగా వ్యాఖ్యలు చేయడంతో పరిస్థితి మరింత జఠిలంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఈ విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ వేదికగా బుధవారం రోజంతా నేతల వరుస భేటీలు జరిగాయి. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా సీనియర్

- మిగతా3లో



## డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్


- రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసుల ఎత్తివేతకు సీఎం విజయ్ ఆదేశం
- గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులు
- సిప్‌కాట్, పరందూర్ ఎయిర్‌పోర్ట్ నిరసనకారులకు ఊరట

## కేటీఆర్ మాటలన్నీ పచ్చి అబద్ధాలు

- “ఎన్నికల్లో చెప్పిన మాటను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
- వరుస ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా బీఆర్ఎస్కు జ్ఞానోదయం కాలేదు
- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు గెలిచినా బీఆర్ఎస్ మేల్కొవడం లేదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



## కేసీఆర్ రాజీనామా చేస్తే తట్టుకొనే దమ్ముందా?




- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సూటిప్రశ్న
- కేసీఆర్ రాజీనామాతో ఢిల్లీ దిగి వచ్చి తెలంగాణ ఇచ్చింది
- మా అధినేతే లేకపోతే రేవంత్‌కు సీఎం పదవి వచ్చేది కాదు
- ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ సీఎంగా అసెంబ్లీకి వస్తారు
- రాష్ట్ర సంపద కోసం కుక్కల్లా సీఎం, మంత్రుల కొట్లాట
- చంద్రబాబుకు చెంచాగిరీ చేస్తూ తెలంగాణ జలాల అప్పగింత
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చార్జిషీట్ విడుదల

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, ఉద్యమ నాయకుడు కేసీఆర్‌కు రాజీనామాలు కొత్త కాదని.. ఆయన రాజీనామాతోనే ఢిల్లీ దిగి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు గుర్తుచేశారు. కేసీఆర్ లేకపోతే రేవంత్‌కు సీఎం పదవి ఉండేది కాదన్నారు. కేసీఆర్‌ను రాజీనామా చేయాలనే నైతిక అర్హత రేవంత్‌కు లేదన్నారు. కేసీఆర్ రాజీనామా చేస్తే రేవంత్‌రెడ్డి లాంటి అర్భకుడికి తట్టుకొనే శక్తి ఉందా?

- మిగతా3లో



## అయోధ్య ట్రస్టు తొలి సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా

- అయోధ్య రామ మందిర ట్రస్ట్‌కు తొలి సీఈఓగా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా
- సీఈఓ నియామకంతో పాటు ట్రస్ట్ పరిపాలనలో మరో కీలక మార్పు
- సీఈఓతో పాటు ముగ్గురు కొత్త ట్రస్టీల నియామకం
- సీఈఓకు విస్తృత అధికారాలు

# డిసెంబర్‌లో ఎన్నికలు

- రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధం
- డిసెంబర్‌లో జీహెచ్‌ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు ఇతర వాయిదా పడిన పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచన
- అక్టోబర్ 19 తర్వాత షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం
- వాతావరణ పరిస్థితులు, పరిపాలన సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని తీసుకోనున్న నిర్ణయం
- ప్రస్తుతం ‘సర్’ ప్రక్రియ కొనసాగుతుండటంతో అధికారులు దానిపైనే ప్రధానంగా దృష్టి పెట్టారు.




హైదరాబాద్

తెలంగాణలో రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. డిసెంబర్‌లో జీహెచ్‌ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు ఇతర వాయిదా పడిన పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. జీహెచ్‌ఎంసీని హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్‌గా పునర్వ్యవస్థీకరించడం, ‘సర్’ ప్రక్రియ కారణంగా ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైంది. అక్టోబర్ 19 తర్వాత షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. వాతావరణ పరిస్థితులు, పరిపాలన సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకోనున్నారు.తెలంగాణలో రెండో దశ మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. డిసెంబరు నెలలో హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లతో పాటు

- మిగతా3లో

# బీఎల్‌ఓలు ప్రజాస్వామ్యానికి పిల్లర్లు



బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) 'ప్రజాస్వామ్యానికి పిల్లర్లు' లాంటివారని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అభివర్ణించారు. ఓటర్ల జాబితాల తయారీలో, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడడంలో వారు పోషిస్తున్న పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. గోవా పర్యటనలో భాగంగా బుధవారం బూత్? స్థాయి అధికారులను ఉద్దేశించి సీఈసీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "భారత ఎన్నికల వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడడం నాకు గొప్ప అనుభూతిని ఇచ్చింది. వీరు ఉత్సాహవంతులు, చురుకైనవారు, అలసట ఎరగకుండా పనిచేస్తారు. భారతదేశంలో ఓటర్ల జాబితాను ఈ బూత్ స్థాయి అధికారులు తయారు చేస్తారు. అదే సమయంలో అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలు నియమించిన బూత్ స్థాయి ఏజెంట్లు వీటిని తనిఖీ (ఆడిట్) చేస్తారు. ఈ పారదర్శకత పోలింగ్?, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కూడా కొనసాగుతుంది. భారతదేశంలో ఏ పోలింగ్ కేంద్రంలోనైనా పోలింగ్ ప్రక్రియను అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారు. అదే విధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా అభ్యర్థుల కౌంటింగ్ ఏజెంట్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారు" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.

**ప్రపంచంలోనే అత్యంత పారదర్శకమైన ఎన్నికల ప్రక్రియ!**

భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రపంచంలోనే అత్యంత పాదర్శకమైన ప్రక్రియల్లో ఒకటి అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ అన్నారు. భారతదేశంలో ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల నిర్వహణ పూర్తిగా భారత రాజ్యాంగం, చట్టం, ఎన్నికల సంఘం (ఈసీఐ) జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో ఎన్నికల సంఘానికి, పౌరులకు మధ్య బీఎల్?ఓలు ఒక కనెక్షన్? లాంటివారని సీఈసీ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా తయారీలో బీఎల్?ఓలు ఎంతటి కీలక పాత్ర పోషించారో, ఇప్పటికీ ఎలా పోషిస్తున్నారో చెప్పారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన గోవా ఓటర్లను కూడా ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా కొంకణి, ఇంగ్లీష్? భాషల్లో, బీఎల్?ఓల పాత్రను వివరించే చిన్న వీడియోలను సీఈసీ విడుదల చేశారు. గోవా సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఈ వేడుకలు ప్రదర్శించారు. ఈ సమావేశంలో బీఎల్?ఓలు అడిగిన ప్రశ్నలకు జ్ఞానేశ్ కుమార్ నేరుగా సమాధానాలు చెప్పి, వారి సందేహాలను నివృత్తి చేసే ప్రయత్నం చేశారు. బుధవారం జ్ఞానేశ్ కుమార్ గోవాకు రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చారు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు క్షేత్రస్థాయి ఎన్నికల సంసిద్ధతను సమీక్షించనున్నారు.

**అది ఓటు చోరీ సంఘం: రాహుల్ గాంధీ**

ఇంతకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం తీవ్ర విమర్శలు చేశారు. అది భారత ఎన్నికల సంఘం కాదని, 'ఓటు చోరీ సంఘం' అని ఆరోపించారు. మహారాష్ట్రలో ఎస్?ఐఆర్? ద్వారా ఓటరు జాబితా నుంచి 2.06 కోట్ల మంది పేర్లను తొలగించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "బీజేపీకి ఎలాగైనా విజయం చేకూర్చాలన్న లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ, ఓటు చోరీ సంఘం నిరంతరం తమ ఎత్తుగడలను మారుస్తున్నాయి. ఓటు చోరీ చేసి ఏర్పడిన ప్రభుత్వానికి ప్రజలు ముఖ్యం కాదు. అందుకే బీజేపీ ఏనాడూ ప్రజల మాటను పట్టించుకున్న పాపాన పోలేదు. మహారాష్ట్రలో 2024 లోక్?సభ ఎన్నికల తర్వాత శాసనసభ ఎన్నికల ముందు అకస్మాత్తుగా 39 లక్షల ఓట్లను జతచేశారు. నేను ఆనాడు, ఇప్పుడూ ఒకటే చెబుతున్నాను. ఇది కచ్చితంగా ఓటు చోరీ. స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించే సంస్థగా కాకుండా, ఎన్నికల సంఘం బీజేపీ అధికార పీఠాన్ని కాపాడే కమిషన్?లా ప్రవర్తిస్తోంది" అని ఆయన ఆరోపించారు.

# అయోధ్య ట్రస్టు తొలి సీఈఓగా ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా



అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. రామ మందిర ట్రస్ట్‌కు తొలి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నియమించింది. బుధవారం జరిగిన ట్రస్ట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనను విడుదల చేసింది. భారత వాయుసేనలో సుదీర్ఘ అనుభవం ఉన్న మిశ్రా, ఆపరేషన్ సిందూర్? సమయంలో సమయంలో వెస్ట్రన్ ఎయిర్ కమాండ్ అధిపతిగా వ్యవహరించారు. అలాగే ట్రస్ట్ నూతన ప్రధాన కార్యదర్శిగా గోవింద్ దేవ్? గిరి ఎంపికయ్యారు. మదన్?మోహన్ పాండే, మహేశ్ భాగ్‌చంద్కా, డాక్టర్ నిర్మలా యాదవ్ కొత్త ట్రస్టీలుగా నియమితులయ్యారు.

విరాళాల దుర్వినియోగ ఆరోపణల నేపథ్యంలో ఆలయ పరిపాలనను సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా సీఈఓ పదవిని ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించడం, రోజువారీ ఆలయ నిర్వహణ సిబ్బందిని సమన్వయం చేయడం వంటి విధులను నూతన సీఈఓ నిర్వర్తించనున్నారు. ట్రస్ట్ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు చట్టపరమైన, నియంత్రణపరమైన నిబంధనలు, ట్రస్ట్ డీడ్ ప్రకారం కార్యకలాపాలు సాగుతున్నాయో లేదో కూడా సీఈఓ పర్యవేక్షించనున్నారు. సంస్థలో అత్యున్నత కార్యనిర్వాహక అధికారిగా సీఈఓ వ్యవహరించనున్నారు.

**ప్రత్యేకంగా సీఈఓ ఎంపిక ప్రక్రియ**

రామమందిర సీఈఓ ఎంపిక ప్రక్రియను ప్రత్యేకంగా చేపట్టారు. ఏఐ ఆధారిత స్క్రీనింగ్‌తో పాటు మాన్యువల్ మూల్యాంకనాన్ని కూడా ఉపయోగించారు. మొత్తం 600 మార్కుల ప్రాతిపదికన అభ్యర్థుల అర్హతలు, సామర్థ్యాలను పరిశీలించారు. సీఈఓ పదవికి మొత్తం 5,585 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రాథమిక అసెస్‌మెంట్‌లో 3,577 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. అందులో 470 లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని తదుపరి దశకు ఎంపిక చేశారు. ఆ తర్వాత 108 మంది అభ్యర్థులతో వర్చువల్ ఇంటరాక్షన్స్ నిర్వహించారు. చివరకు 16 మందిని తుది ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. ఆగస్టు 11, 12 తేదీల్లో అయోధ్యలో వీరికి ముఖాముఖి ఇంటర్వ్యూలు జరిగాయి.

సీఈఓ ఎంపిక కోసం జులై 6న ముగ్గురు సభ్యులతో ప్రత్యేక సెర్చ్ కమిటీని ఏర్పాటు చేశారు. రిటైర్డ్ జస్టిస్ ప్రమోద్ కోహ్లీ, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ విష్ణుకాంత్ చతుర్వేది, సురేశ్ హవారేలతో ఈ కమిటీ ఏర్పాటైంది. అభ్యర్థుల అర్హతలు, అనుభవం, పరిపాలనా సామర్థ్యాలను పరిశీలించిన అనంతరం తుది ఎంపిక ప్రక్రియ పూర్తయింది.

**ఎవరీ జితేంద్ర మిశ్రా**

ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా భారత వాయుసేనలో 38 ఏళ్లకు పైగా సేవలందించారు. వెస్ట్రన్ ఎయిర్ కమాండ్‌కు ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా పనిచేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆయనకు సర్వోత్తమ్ యుద్ధ సేవా మెడల్ (ఎస్‌వైఎస్‌ఎం), అతివిశిష్ట సేవా మెడల్ (ఏవీఎస్‌ఎం), విశిష్ట సేవా మెడల్ (వీఎస్‌ఎం) వంటి పురస్కారాలు లభించాయి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని దియోరియాకు చెందిన జితేంద్ర మిశ్రా, 2026 ఏప్రిల్ 30న భారత వాయుసేన నుంచి పదవీ విరమణ చేశారు. సుదీర్ఘ కెరీర్‌లో ఫైటర్ స్క్వాడ్రన్ కమాండింగ్ ఆఫీసర్‌గా, చీఫ్ టెస్ట్ పైలట్‌గా, రెండు కీలక వైమానిక స్థావరాలకు ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్‌గా సేవలందించారు. అలాగే ఆపరేషనల్ ప్లానింగ్ అండ్ అసెస్‌మెంట్ గ్రూప్ డైరెక్టర్, ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రాజెక్ట్స్ విభాగం అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, ఏఎస్?టీఈ కమాండెంట్, డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ వంటి కీలక పదవుల్లో పనిచేశారు. ప్రస్తుత బాధ్యతలు చేపట్టే ముందు ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (ఆపరేషన్స్) డిప్యూటీ చీఫ్‌గా ఉన్నారు.

**ముగ్గురు కొత్త ట్రస్టీలు**

సీఈఓ నియామకంతో పాటు ట్రస్ట్ పరిపాలనలో మరో కీలక మార్పు జరిగింది. ముగ్గురు కొత్త ట్రస్టీలను నియమించారు. దిల్లీకి చెందిన మహేశ్ భగ్‌చంద్కా, అయోధ్యకు చెందిన మదన్ మోహన్ పాండే, షికోహాబాద్‌కు చెందిన నిర్మలా యాదవ్‌లను కొత్త ట్రస్టీలుగా ఎంపిక చేశారు. మహేశ్ భగ్‌చంద్కాను విశ్వహిందూ పరిషత్ దివంగత నేత అశోక్ సింఘాల్‌కు బంధువుగా చెబుతున్నారు. కొత్త ట్రస్టీల నియామకం కూడా ట్రస్ట్ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాల్లో ఒకటిగా నిలిచింది.

# కెరీర్ అవకాశాలు కోల్పోతున్న జెన్‌జీ- లింక్డిన్ నివేదికలో వెల్లడి

విమర్శలకు గురవుతామనే భయంలో, జెన్‌జీ నిపుణులు కెరీర్ అవకాశాలు కోల్పోతున్నారని లింక్డ్‌ఇన్ నివేదిక తాజాగా వెల్లడించింది. జెడ్జ్ చేస్తారేమోననే భయంతో, తమ కెరీర్ ఎదుగుదలకు సహాయపడే వ్యక్తులతో సంబంధాలు ఏర్పరుచుకోవడానికి లేదా పరిచయాలు పెంచుకోవడానికి చాలా మంది జెన్‌జీ నిపుణులు వెనకడుగు వేస్తున్నారని పేర్కొంది. ముఖ్యంగా భారతదేశానికి చెందిన జెన్?జీ నిపుణులు నిరంతరం ఆన్‌లైన్ ప్రపంచంతో అనుసంధానమై ఉంటున్నారు. కానీ వారి కెరీర్‌కు ఉపయోగపడే వ్యక్తులతో మాట్లాడడానికి, లేదా నెట్‌వర్కింగ్ చేయడానికి 83 శాతం మంది వెనకాడుతున్నారని లింక్డిన్ నివేదిక స్పష్టం చేసింది. లింక్డ్‌ఇన్ రిపోర్టు ప్రకారం, "ఇతరులు తమను తప్పుగా అంచనా వేస్తారనే భయం 44 శాతం మందిలో ఉండగా, ఇతరులను ఇబ్బందిపెడుతున్నామనే ఆందోళనలో 39 శాతం ఉన్నారు. తాము నిజాయితీగా మాట్లాడడం లేదని ఇతరులు అనుకుంటారోమోనని 37 శాతం మంది అనుకుంటున్నారు. అందువల్ల జెన్‌జీ యువతీయువకులు విలువైన సలహాలు పొందలేకపోతున్నారు. కొత్త పరిచయాలు చేసుకోలేక, మంచి అవకాశాలు అందుకోలేకపోతున్నారు."

లింక్డ్‌ఇన్ కోసం సెన్సెస్‌వైడ్ అనే సంస్థ ఈ 2026 జులై 20 నుంచి ఆగస్టు 11 మధ్య ఒక సర్వే నిర్వహించింది. భారత్, యూకే, యూఎస్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, సింగపూర్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, యూఏఈ, సౌదీ అరేబియా వంటి దేశాల్లో ఈ సర్వే చేపట్టింది. ఈ దేశాల్లో ఫుల్ టైమ్, పార్ట్ టైమ్ పని చేసే 18 నుంచి 80 ఏళ్ల వయస్సు గల 18,050 మంది స్పందనలను తీసుకుని నివేదిక రూపొందించింది.

**ఎలా రిలేషన్ ఏర్పరుచుకోవాలో తెలియక!**

ఈ నివేదిక ప్రకారం, 79 శాతం మంది భారత జెన్? జీ యువతకు వృత్తిపరమైన సంబంధాలు చాలా ముఖ్యమని తెలుసు. అయినప్పటికీ సగం మందికి పైగా (52 శాతం) వాటిని ఎలా ప్రారంభించాలో తెలియక సతమతం అవుతున్నారు. అలాగే 53 శాతం మంది తమ పరిచయాలను నిజమైన సంబంధాలుగా మార్చుకోవడానికి ఇబ్బందిపడుతున్నారు. పైగా అందుకు అయ్యే ఖర్చుల గురించి ఆందోళన చెందుతున్నారు. లింక్డ్‌ఇన్ డేటా ప్రకారం, భారతదేశంలో కంపెనీలో అంతర్గత పరిచయాలు ఉన్న వ్యక్తులకు, అలాంటి పరిచయాలు లేని వారితో పోలిస్తే దాదాపు 8.5 రెట్లు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంది. అయితే వృత్తిపరమైన సంబంధాలను ఎలా నిర్మించుకోవాలో, తమకు ఎవరూ స్పష్టంగా చెప్పడంలేదని ప్రతి ఐదుగురిలో ముగ్గురు (59 శాతం) జెన్‌జీ యువత చెబుతున్నారు. చాలా మంది ఈ విషయంతో తమకు పెద్దగా మార్గదర్శకత్వం లభించడంలేదని, తమంతట తామే నేర్చుకోవాల్సి వస్తోందని చెప్పారు. దీని వల్ల ఎవరిని, ఎప్పుడు, ఎలా సంప్రదించాలి? ఏం మాట్లాడాలి అనేది తెలుసుకోవడం చాలా కష్టంగా మారుతోందని యువత అభిప్రాయపడుతున్నారు. జెన్ జీ యువత ఇతరులను సంప్రదించడానికి సంకోచిస్తున్నప్పటికీ, మెజారిటీ మిలీనియల్స్ (92 శాతం), జెన్ ఎక్స్ నిపుణులు (95 శాతం) తమకు తెలియని వారైనా సరే, కెరీర్ ప్రారంభంలో ఉన్నవారికి సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. "ఇప్పుడు ఉద్యోగాలు మారుతు న్నాయి. కెరీర్ మార్గాలు కూడా ఒకేలా సరళంగా ఉండడం లేదు. ఇలాంటి సమయంలో కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం ఎంత ముఖ్యమో, సమాజంలో ఇతరులతో మంచి పరిచ యాలు పెంచుకోవడం కూడా అంతే ముఖ్యం. అయితే నెట్‌వర్కింగ్ పెంచుకోవడం అనగానే ఎవరో తెలియని వారితో పరిచయాలు పెంచుకోవడం, లేదా ఇబ్బందిగా మాట్లాడడం కాదు. చిన్న చిన్న మాటలే కాలక్రమేణా మీపై నమ్మకాన్ని పెంచుతాయి.

## డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్

తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది. 2021 మే నుంచి 2026 మధ్య కాలంలో అప్పటి ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వం సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు. ఆ సమయంలో రైతులు, ఉపాధ్యాయులపై పలు కేసులు నమోదు చేశారని, అవి ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల న్యాయమైన డిమాండ్లకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని విజయ్ స్పష్టం చేశారు. కేసుల ఎత్తివేత నిర్ణయం ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, 'నీట్'కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేసులను ఉపసంహరించుకోవాలని సీపీఐ, ఎన్ఎల్‌సీ ఆందోళనకారులపై కేసులను రద్దు చేయాలని పీఎంకే పార్టీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే, ఈ డిమాండ్లపై టీవీకే ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు.

## రామమందిర ట్రస్టులో కీలక మార్పులు..

్పులు చోటుచేసుకున్నాయి. బుధవారం నిర్వహించిన సమావేశంలో ట్రస్టుకు ముగ్గురు కొత్త సభ్యులను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా, ఆలయ నిర్వహణ కోసం తొలిసారిగా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నియామకాన్ని కూడా త్వరలోనే పూర్తి చేయనున్నారు. నూతనంగా నియమితులైన సభ్యుల్లో ఢిల్లీకి చెందిన మహేశ్ భగచంద్కా, అయోధ్యకు చెందిన మదన్ మోహన్ పాండే, షికోహాబాద్ వాసి నిర్మలా యాదవ్ ఉన్నారు. వీరిలో మహేశ్ భగచంద్కా, దివంగత విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అగ్రనేత అశోక్ సింఘాల్‌కు సమీప బంధువు కావడం గమనార్హం. ట్రస్టు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేయడం, మరో సభ్యుడు విమలేంద్ర మోహన్ మిశ్రా కన్నుమూయడంతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఏడాది ఆరంభంలో ఆలయ విరాళాల నిర్వహణలో అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, పరిపాలనలో పారదర్శకత పెంచేందుకు ట్రస్టు పునర్వ్యవస్థీకరణకు పూనుకుంది. ఇందులో భాగంగానే ఈ తాజా నియామకాలు జరిగాయి. ఆలయ దైనందిన కార్యకలాపాలు, ఆర్థిక వ్యవహారాలను మరింత వృత్తిపరంగా నిర్వహించేందుకు తొలిసారిగా సీఈఓ పదవిని అందుబాటులోకి తెచ్చారు. ఈ పోస్టుకు సుమారు 5,500కు పైగా దరఖాస్తులు రాగా, త్రిసభ్య ఎంపిక కమిటీ ముగ్గురి పేర్లను ట్రస్టుకు సిఫార్సు చేసింది. వీరిలో ఒకరిని సీఈఓగా ఎంపిక చేసే ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. బహుశా సెప్టెంబరు 3వ తేదీన సీఈఓ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## 'ఇది సహాయం కాదు నైతిక బాధ్యత వహించాల్సిందే'



నేపాల్‌లో ఆగస్ట్ 26న సంభవించిన భారీ ఫ్లాష్ ఫ్లడ్స్ తీవ్ర విషాదాన్ని మిగిల్చిన నేపథ్యంలో ఆ దేశం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ స్థాయిలో తన గళం విప్పుతోంది. ఈ విపత్తు మానవ నిర్మిత భూతాపం (గ్లోబల్ వార్మింగ్) వల్ల ఏర్పడిన ఉష్ణోగ్రతల మార్పుల ఫలితమేనని, కాబట్టి వాతావరణ మార్పుల కారణంగా తమ దేశానికి జరిగిన నష్టానికి భారత్, చైనా, అమెరికా వంటి దేశాల నుంచి పరిహారం కోరుతోంది. ప్రపంచంలోనే అత్యధికంగా కార్బన్ ఉద్గారాలను (గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలు) ఈ దేశాలే విడుదల చేస్తున్నాయని, అందుకే తమకు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని డిమాండ్ చేసింది. ఇకపై తాము విదేశాల నుంచి సహాయం కోరడం లేదని, కేవలం న్యాయం, పరిహారం మాత్రమే కోరుతున్నామని నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ ప్రకటించారు. విపత్తు ద్వారా అందించే సహాయాన్ని కేవలం విరాళంగా కాకుండా– నైతిక, చట్టపరమైన బాధ్యతగా చూడాలని, అందుకే ఈ సహాయం న్యాయం, పరిహారం కేటగిరీలోకి వస్తుందని చెప్పారు.

వాతావరణ మార్పులకు కారణమయ్యే ఉద్గారాల ప్రభావం నేపాల్‌లో చాలా తక్కువగానే ఉన్నప్పటికీ, గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను మాత్రం తీవ్రంగా ఎదుర్కొంటోందని ఖనాల్ పేర్కొన్నారు. ముఖ్యంగా హిమనీనదాలు (గ్లేసియర్లు) వేగంగా కరుగుతుండటం, పర్వత ప్రాంతాల్లో తీవ్రమైన ప్రకృతి విపత్తులు సంభవించడం ఆందోళనకరమన్నారు. కాంటిపూర్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన శిశిర్ ఖనాల్– 'ప్రపంచం సృష్టించిన సంక్షోభానికి నేపాల్ భారీ మూల్యం చెల్లిస్తోంది. హిమనీనదాలు కరిగిపోతుండటం, పర్వత ప్రాంతాల్లో సంభవిస్తున్న భారీ వరదలు గ్లోబల్ క్లైమేట్ చేంజ్‌కు సంబంధించిన పరిణామాలు. అందుకే ఇది దాతృత్వం లేదా సహాయానికి సంబంధించిన విషయం కాదు. ఇది చట్టపరమైన, నైతిక బాధ్యతకు సంబంధించిన విషయం' అని స్పష్టం చేశారు. ప్రధాన ఉద్గార దేశాలపై ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికల్లో గట్టిగా లేవనెత్తుతామని శిశిర్ తెలిపారు. వాతావరణ మార్పుల కారణంగా చిన్న దేశాలు ఎదుర్కొంటున్న నష్టాలకు పరిహారం అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. భారత్ మాత్రం పారిశ్రామికంగా ముందుగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలు ఎక్కువ కార్బన్ ఉద్గారాలు చేస్తున్నాయని ఎప్పటినుంచో వాదిస్తోంది. వాతావరణ మార్పుల ప్రభావాలతో నష్టపోయే అభివృద్ధి చెందుతున్న దేశాలకు 'లాస్ అండ్ డ్యామేజీ' పరిహారంపై భారత్ గతంలోనే మద్దతు తెలిపింది. అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాలు అవసరమైన ఆర్థిక వనరులను అందించాలని భారత్ చెబుతోంది. ఇదిలా ఉండగా, ఆగస్ట్ 26న భోటెకోషి నదీ పరివాహక ప్రాంతంలో ఆకస్మిక వరదలతో 'నేపాల్ ఫండ్ ఫర్ రెస్పాండింగ్ టు లాస్ అండ్ డ్యామేజ్' నుంచి అత్యవసర ఆర్థిక సహాయం కోరింది. వాతావరణ మార్పుల వల్ల తీవ్రంగా ప్రభావితమయ్యే అభివృద్ధి చెందుతున్న దేశాలకు సహాయం చేసేందుకు 2022లో ఈజిప్టులో జరిగిన జూూ27 లో ఈ నిధిని ఏర్పాటు చేశారు. 2023లో దుబాయ్‌లో జరిగిన జూూ28 లో దాని నిర్వహణకు సంబంధించిన వ్యవస్థను ముందుకు తీసుకెళ్లారు. నేపాల్ ఆర్థిక మంత్రి స్వర్ణిమ్ వాగ్లే, అటవీ, వ్యవసాయ శాఖ మంత్రి గీతా చౌదరి సంయుక్తంగా ఈ ఫండ్ బోర్డుకు లేఖ కూడా పంపారు. వరదల కారణంగా భారీ ప్రాణ నష్టం సహా ఇళ్లు, మౌలిక వసతులు ధ్వంసమయ్యాయని, ప్రజలు నిరాశ్రయులయ్యారని అందులో పేర్కొన్నారు.

**తక్షణ సహాయం కావాలి**

విపత్తు కారణంగా మొత్తం నష్టాన్ని ఇంకా పూర్తిగా అంచనా వేయలేదని నేపాల్ తెలిపింది. అయితే ప్రస్తుత సమాచారం ప్రకారం నష్టం భారీగా ఉందని, దేశం తక్షణమే స్పందించే అంతటి పరిస్థితుల్లో లేదని పేర్కొంది. తమకు తక్షణ సహాయం కావాలని లాస్ అండ్ డ్యామేజ్ ఫండ్ బోర్డు సభ్యుడు, నేపాల్ అటవీ శాఖ జాయింట్ సెక్రటరీ మహేశ్వర్ ధకాల్ చెప్పారు. ఆగస్ట్ 26న నేపాల్– టిబెట్ సరిహద్దు ప్రాంతంలో గ్లేసియర్ బద్ధలవ్వడం, కొండ చరియలు విరిగిపడటం వంటి కారణాలతో వరదలు ఉద్ధృతంగా ప్రవహించాయి. భోటెకోషి నది ద్వారా నీరు, శిథిలాలు, మట్టి కింది ప్రాంతాలవైపునకు దూసుకెళ్లడంతో భారీ ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. ఈ విపత్తులో మృతుల సంఖ్య ఇప్పటికే 1000 దాటగా, సుమారు మరో 4 వేల మంది ఆచూకీ గల్లంతైనట్లు నేపాల్ అధికారులు తెలిపారు.

# తెగని పంచాయితీ.. తగ్గని సురేఖ!

-మొదటిపేజీ తరువాయి

మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు, దీని పర్యవసానాలు వంటి అంశాలపై చర్చించేందుకు రాష్ట్ర నేతలను ఢిల్లీకి పిలిపించిన అధిష్టానం.. బుధవారం వారితో సమావేశాలు నిర్వహించింది. కొండా సురేఖ విషయమై మంగళవారం రాత్రే ముఖ్యమంత్రి అభిప్రాయం తీసుకున్న ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్, బుధవారం తొలుత ఉదయం 11.30 గంటల సమయంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. వారిద్దరి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా సుస్మిత, మంత్రి సురేఖల వ్యవహారాన్ని పీసీసీ అధ్యక్షుడు తప్పుపట్టినట్లు తెలిసింది. సుస్మిత వ్యాఖ్యలతో ప్రభుత్వం, పార్టీలో గందరగోళం నెలకొందని, అనేకమంది జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు దీన్ని తప్పుపట్టినట్లుగా మహేశ్ వివరించినట్లు సమాచారం. కూతురు మాట్లాడిన విషయాలను సురేఖ తప్పుపట్టకపోగా, ఆ వ్యాఖ్యలతో తనకేం సంబంధం అన్న రీతిలో స్పందించడం సరైంది కాదని అన్నట్టు తెలిసింది. సురేఖపై క్రమశిక్షణా చర్యల విషయంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా సమ్మతమేనని చెప్పినట్టు సమాచారం.

**ఎమ్మెల్యేలు స్పందించడంపై మీనాక్షి అసహనం!**

అయితే పీసీసీ వైఖరికి భిన్నంగా మీనాక్షి స్పందించినట్లు తెలుస్తోంది. ఓ మంత్రి కుమార్తె మాట్లాడితే దానిపై హుటాహుటిన 20 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పందించడం సరైందేనా? ఇది ఎవరి ఆదేశాల మేరకు జరిగిందన్న రీతిలో మీనాక్షి మాట్లాడినట్టు చెబుతున్నారు. పార్టీలోని ఇతర ఎమ్మెల్యేలు, నేతలు మాట్లాడితే స్పందించని ఎమ్మెల్యేలు.. సుస్మిత వ్యాఖ్యలపై అంతలా స్పందించడాన్ని చాలామంది సీనియర్లు తప్పుపట్టిన విషయాన్ని ఆమె ప్రస్తావించినట్లు సమాచారం.

**మధ్యలో వచ్చిన రేవంత్..**

కేసీ వేణుగోపాల్‌తో మీనాక్షి, మహేశ్‌ల భేటీ జరుగుతుండగానే.. కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ ముగించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేరుగా ఇందిరాభవన్‌కు చేరుకుని వారితో జత కలిశారు. వీరి భేటీ కొనసాగుతుండగానే అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం కార్యాలయానికి రావడంతో అంతా కలిసి ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగానూ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఇద్దరూ సురేఖ అంశాన్ని తీవ్రంగా తప్పుపట్టడమే కాకుండా రాష్ట్ర నేతల అభిప్రాయాన్నీ వివరించారు. ఆమెను కేబినెట్ నుంచి తొలగించాలన్న అభిప్రాయాన్నే ఖర్గే వద్ద వెలిబుచ్చినట్లు తెలిసింది.

**రాష్ట్రంలో పరిణామాలపై ఖర్గే అసంతృప్తి**

రాష్ట్ర కాంగ్రెస్‌లో జరుగుతున్న కుమ్ములాటలు, ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలపై ఖర్గే తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో జరుగుతున్న వరుస పరిణామాలు, కలహాలతో చెడ్డపేరు వస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రభుత్వం, పార్టీలోని నేతలపై అనేక ఫిర్యాదులు అధిష్టానానికి అందుతున్నాయని, వీటిని రాష్ట్ర స్థాయిలోనే కట్టడి చేయకపోవడానికి గల కారణాలపై గట్టిగా నిలదీసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ, ప్రభుత్వం మధ్య కొరవడిన సమన్వయం, నేతల మధ్య ఏర్పడ్డ అభిప్రాయ భేదాలను పరిష్కరించడంలో వైఫల్యమే దీనికి కారణమని ఆయన పేర్కొనట్లు సమాచారం. అయితే సురేఖ వ్యవహారంలో ఆమెను పిలిచి మాట్లాడతామని, ఆ తర్వాత తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని ఖర్గే స్పష్టం చేశారు. గంట పాటు చర్చల అనంతరం ముఖ్యమంత్రి ఏఐసీసీ కార్యాలయం వెనుక గేటు ద్వారా బయటకి వెళ్లిపోయారు. కొద్దిసేపటికి మీనాక్షి సైతం అక్కడి నుంచి నిష్క్రమించారు.

**సురేఖ ఎంట్రీ.. గంట పాటు వెయిటింగ్**

ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, మీనాక్షితో ఖర్గే, కేసీల భేటీ జరుగుతుండగానే మంత్రి కొండా సురేఖ సైతం ఇందిరాభవన్‌కు వచ్చారు. నేరుగా ఖర్గే కార్యాలయానికి వెళ్లిన ఆమె.. అక్కడ గంట సేపు నిరీక్షించారు. సీఎం, మీనాక్షి, కేసీలు వెళ్లిపోయాక ఖర్గేతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల అవినీతి, వారిపై వచ్చిన భూకబ్జా ఆరోపణలు, వివిధ సందర్భాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు, కేబినెట్‌లోని ఇతర మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆయనకు ఒక నివేదిక అందించినట్లు తెలిసింది. అనంతరం సురేఖ మీడియాతో ముచ్చటించారు.

**మీనాక్షి, సురేఖ, ఉత్తమ్ మంతనాలు**

మీడియాతో సురేఖ ముచ్చటిస్తున్న సమయంలోనే రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇందిరాభవన్‌కు వచ్చారు. ఉత్తమ్‌ను చూసిన సురేఖ ఆయనతో కలిసి ఇందిరాభవన్‌కు తిరిగొచ్చి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిణామాలు, ప్రభుత్వ పెద్దలపై ఆరోపణలు, ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన నివేదికను ఆమెకు అందజేశారు. తనను మంత్రివర్గంలో కొనసాగించాలని, తన కూతురు మాట్లాడిన దానికి తనను బాధ్యురాలిని చేయరాదని కోరారు. అనంతరం బయటకు వచ్చి విలేకరులతో మాట్లాడారు.

**సురేఖ ఆరోపణలను ఖర్గేకు వివరించిన రేవంత్**

సురేఖ విలేకరులతో మాట్లాడిన తర్వాత.. సీఎం రేవంత్ మరోసారి ఖర్గేను కలిసారు. సురేఖ విలేకరులతో మాట్లాడుతూ చేసిన ఆరోపణలపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఏఐసీసీ కార్యాలయం వేదికగా ఆమె ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర నేతలపై ఆరోపణలు చేశారంటూ ఆయనకు చెప్పినట్లు సమాచారం. ఇంత జరిగాక కూడా ఆమెపై చర్యలు తీసుకోకుండా ఉపేక్షించడం తగదని అన్నారని తెలిసింది. ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి కూడా పాల్గొన్నారు. కాగా ఈ అన్ని అంశాలపై రాహుల్‌గాంధీ ఢిల్లీకి వచ్చిన తర్వాత చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఖర్గే హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఖర్గేతో భేటీ తర్వాత రేవంత్, భట్టి.. వైఎస్సార్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్నారు.

# కేసీఆర్ రాజీనామా చేస్తే తట్టుకొనే దమ్ముందా?

-మొదటిపేజీ తరువాయి


అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి మురికి మాటలు వినేందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావాలా అని ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ కచ్చితంగా తిరిగి ముఖ్యమంత్రిగా అసెంబ్లీకి వస్తారన్నారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు, ఇతర నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో బుధవారం కేటీఆర్ 23 పేజీల చార్జిషీట్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన పార్టీ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగట్టారు.

**కాంగ్రెస్ పాలనలో ప్రజలకు నరకం..**

ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో ప్రజలకు నరకం చూపించిందని కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజాపాలన కాదని.. వెయ్యి రోజుల శని పాలన, ప్రజాపీడన అని విమర్శించారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప ఈ ప్రభుత్వం సాధించిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను ఈ శతాబ్దంలోనే అతిపెద్ద మోసంగా అభివర్ణించారు. రాష్ట్రంలో అచ్చ కాంగ్రెస్ లేదా పచ్చ కాంగ్రెస్ పాలన కనిపించడం లేదని.. లుచ్చా కాంగ్రెస్ పాలన నడుస్తోందని దుయ్యబట్టారు.

**సంపాదన కోసం సీఎం, మంత్రుల కొట్లాట**

ఎంగిలి విస్తరాకుల వద్ద కుక్కలు కొట్టుకున్నట్టుగా రాష్ట్ర సంపద కోసం సీఎం, మంత్రులు కొట్లాడుకుంటున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'అసమర్థత ప్రో మ్యాక్స్, అవినీతి అల్ట్రా మ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ స్థాయిలో కాంగ్రెస్ పాలన సాగుతోంది. చంద్రబాబుకు చెంచాగిరీ చేస్తూ తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా, గోదావరి జలాలను గురుదక్షిణగా అప్పగించే ప్రయత్నం జరుగుతోంది. తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి రాష్ట్రానికి నష్టం చేసేలా ఉంది. ఎస్ఎల్‌బీసీ కూలిపోయినా, చెక్ డ్యాంలు దెబ్బతిన్నా కేంద్ర సంస్థలు, బీజేపీ నేతలు నోరు మెదపడం లేదు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైంది. రూ. 50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. యూరియా అడిగిన రైతులపై లాఠీచార్జి చేయడం, నీళ్లు అడిగితే తీవ్ర వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనం.




కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తోంది. రైతు సంక్షేమానికి సంబంధించిన హామీలను ప్రభుత్వం గాలికి వదిలేసింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు'అని కేటీఆర్ విమర్శించారు.

**ఎంపీల కొడుకులపై యాక్సిడెంట్ల కేసుల నమోదులో వివక్ష**

'హైదరాబాద్‌లో పట్టపగలే హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, సైబర్ నేరాలు జరుగుతున్నాయి. మంత్రుల కుమారులు దౌర్జన్యాలకు పాల్పడినా, ఇతర పార?టల ఎంపీల కుమారులు ప్రమాదాలకు కారణమైనా కేసులు నమోదు చేయడంలో పోలీసులు వివక్ష చూపుతున్నారు. బొల్లారం మిలిటరీ స్థావరంపైనే దాడి జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. స్కిల్స్ యూనివర్సిటీ పేరుతో పాలిటెక్నిక్ విద్యను అనుసంధానం చేస్తూ తీసుకుంటున్న నిర్ణయాలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం'అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**కేసీఆర్ అప్పగించిన రాష్ట్రాన్ని కుప్పకూల్చారు: హరీశ్‌రావు**

కేసీఆర్ ఎంతో కష్టపడి నిర్మించిన తెలంగాణను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కుప్పకూల్చుతోందని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. 'కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పగిస్తే.. రేవంత్‌రెడ్డి సర్కారు వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చింది. తాగునీరు, సాగునీరు, విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం, శాంతిభద్రతల వంటి రంగాల్లో గతంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కేసీఆర్ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందితే ఇప్పుడు కరెంట్ కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోనే అగ్రగామిగా నిలిచిన వైద్య రంగం నేడు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస మందులు కూడా దొరకని స్థితికి చేరింది. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని బాండు పేపర్లపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. వెయ్యి రోజులు పూర్తయినా వాటిని అమలు చేయలేదు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే చార్జిషీట్ విడుదల చేశాం. ప్రభుత్వం హామీలు అమలు చేయాలని ఒత్తిడి పెంచేందుకు బీఆర్ఎస్ ప్రకటించిన పోరాటాన్ని ప్రజల పోరాటాన్ని కొనసాగిస్తాం'అని హరీశ్‌రావు ప్రకటించారు.

# బీజేపీ పని షురూ...



హైదరాబాద్ : తెలంగాణాకు చెందిన జి కిషన్ రెడ్డి సీనియర్ నాయకుడు. ఆయన విద్యార్థి రాజకీయాల నుంచి బీజేపీలో పనిచేశారు. ఏబీవీపీ నుంచి యువ మోర్చా దాకా అక్కడ నుంచి బీజేపీలో అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉమ్మడి ఏపీలో పనిచేశారు. ఆయన ఎమ్మెల్యేగా అంబర్ పేట నుంచి మూడు సార్లు గెలిచారు. శాసన సభా పక్ష నాయకుడిగా కూడా వ్యవహరించారు. ఇక గత రెండు పర్యాయాలుగా ఆయన ఎంపీగా గెలిచారు. సికింద్రాబాద్ నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్రంలో మంత్రిగా ఏడేళ్ళుగా కొనసాగుతున్నారు. తెలంగాణా బీజేపీకి కూడా ఆయన 2023 ఎన్నికలకు ముందు మరోసారి వ్యవహరించారు. ఇంతటి సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర ఉన్న కిషన్ రెడ్డిని బీజేపీ పార్టీ వ్యవహారాలకు పూర్తిగా వాడుకుంటుంది అన్న ప్రచారం సాగుతోంది. బీజేపీ కీలక మార్పులు చేయబోతోంది అని అంటున్నారు. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారం అందుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ నేపథ్యంలో త్వరలో చేపట్టబోయే కేంద్ర మంత్రి వర్గ విస్తరణలో బీజేపీ ప్రాతినిధ్యం ఈ రాష్ట్రంలో రెట్టింపు చేయాలని ఆలోచిస్తోంది. ప్రస్తుతం రెండుగా ఉన్న కేంద్ర మంత్రి పదవులను నాలుగు చేయాలని బీజేపీ ఆలోచిస్తో అని అంటున్నారు. అంతే కాదు మహిళ బీసీ కోటాను కూడా అనుసరించి మరిద్దరికి కేంద్ర మంత్రి పదవులు ఇస్తారని అంటున్నారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణకు కేంద్ర మంత్రిగా చాన్స్ ఖాయమని అంటున్నారు. అలాగే మల్కాజ్ గిరీ ఎంపీ ఈటెల రాజేందర్ కి కేంద్ర మంత్రి పదవి తథ్యమని అంటున్నారు. వీరిద్దరితో పాటు కొందరి సేవలను పార్టీ కోసం వినియోగించుకోవాలని చూస్తోంది అని అంటున్నారు. ఇక కేంద్ర మంత్రిగా సీనియర్ నేతగా ఉన్న కిషన్ రెడ్డిని బీజేపీ పార్లమెంటరీ బోర్డులోకి తీసుకుంటారు అని అంటున్నారు. తెలంగాణా నుంచి దక్షిణాది నుంచి బీజేపీ ఫోకస్ పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందని అంటున్నారు. బీజేపీకి పార్లమెంటరీ బోర్డు చాలా కీలకం అని చెబుతున్నారు. ఎవరికి ఎక్కడ టికెట్ ఇవ్వాలన్నా ఈ అత్యున్నత విధాయక మండలి నిర్ణయిస్తుంది. ప్రధాని సహా కీలక నేతలు అంతా ఉండే ఈ బోర్డులోకి కిషన్ రెడ్డిని తీసుకుంటారు అని అంటున్నారు. దాని ద్వారా రానున్న కాలంలో తెలంగాణా రాజకీయాన్ని మరింత క్లోజ్ గా మోనిటరింగ్ చేస్తారు అని అంటున్నారు. 2028లో జరిగే ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇవ్వాలి అన్నది కూడా ఇంకా బాగా అధ్యయనం చేసేందుకు ఇది దోహదపడుతుందని అంటున్నారు. అలాగే సమర్థులకు పనిమంతులకు టికెట్ ఇవ్వడం ద్వారా వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరాలని బీజేపీ వ్యూహ రచన చేస్తోంది. అంతే కాదు బీజేపీలో ప్రముఖ నేతలలో ఒకరికి గవర్నర్ చాన్స్ కూడా ఇస్తారని అంటున్నారు. దాని వల్ల ఈ ప్రాంతం మీద బీజేపీ మరింతగా శ్రద్ధ చూపిస్తోంది అన్న సందేశం ఇవ్వాలని అనుకుంటోంది. ఇక రానున్న కాలంలో రాజ్యసభ సీటు వంటి పదవులు కూడా తెలంగాణాకు దక్కవచ్చు అని అంటున్నారు. మొత్తం మీద జాతీయ కార్యవర్గంలో చోటు లేదని భావించే చోట తెలంగాణా నుంచి కిషన్ రెడ్డిని పార్లమెంటరీ బోర్డులోకి తీసుకుంటారు అన్న ప్రచారం సాగుతోంది.

## కేటీఆర్ మాటలన్నీ పచ్చి అబద్ధాలు




హైదరాబాద్: గత ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని.. అప్పుల భారం ఉన్నా తమ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు ఆపలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రూ. 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులు మేమే చెల్లిస్తున్నాం. సర్పంచ్‌ల బకాయిలను కూడా మేమే చెల్లించాం. వెయ్యి రోజుల్లో రూ. 1.76 లక్షల కోట్లు ప్రజలకు ఇచ్చాం" అని పొంగులేటి పేర్కొన్నారు. "ఎన్నికల్లో చెప్పిన మాటను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం. వరుస ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా బీఆర్ఎస్కు జ్ఞానోదయం కాలేదు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులు గెలిచినా బీఆర్ఎస్ మేల్కొవడం లేదు. కేటీఆర్ మాటలన్నీ పచ్చి అబద్ధాలు.. అభూత కల్పనలు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 15 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చాము. త్వరలో మూడు లక్షల పెన్షన్స్ ఇవ్వబోతున్నాం. 2014-2018లో ఎన్నికల మ్యానిఫెస్టో లో పోడు భూముల సమస్య తీరుస్తామన్నారు.. తీర్చారా? బీఆర్ఎస్ పాలనలో అరాచకాలు మర్చిపోయి వంద రోజుల పాలన అంటూ విమర్శలు చేస్తారా?." అంటూ పొంగులేటి మండిపడ్డారు. హరీష్‌రావుకు పొంగలేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. పొడుగు మనిషి 22ఏపై అసెంబ్లీలో ఇరగదీస్తా అంటుండు.. ఎం చేస్తాడో నేను చూస్తా. పక్కా పేపర్ ఆధారాలతో నేను అసెంబ్లీ లోనే సమాధానం చెప్తా.. 22ఏ అడ్డం పెట్టుకుని దందా చేస్తానంటే ఇక నడువదు. ధరణి పేరుతో పక్కరాష్ట్ర రాజులకు భూములను హరీష్ రావు కట్టబెట్టారు. కవిత ప్రశ్నలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలి' అంటూ పొంగులేటి నిలదీశారు.

## డిసెంబర్‌లో ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు వాయిదా పడిన ఇతర పురపాలక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో పురపాలక శాఖ అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. అయితే అప్పటికి జీహెచ్ఎంసీ, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్ల పదవీకాలం పూర్తికాకపోవడంతో వాటికి ఎన్నికలు నిర్వహించలేదు. కొన్ని ప్రత్యేక కారణాలతో మందమర్రి, మణుగూరు, అచ్చంపేట, నకిరేకల్, కొత్తూరు, సిద్దిపేట మున్సిపాలిటీలకు కూడా ఎన్నికలు జరగలేదు. జీహెచ్ఎంసీ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగిసిన అనంతరం ప్రభుత్వం దానిని మూడు కార్పొరేషన్లుగా పునర్వ్యవస్థీకరించింది. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాలను కలుపుతూ మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఈ పునర్వ్యవస్థీకరణ కారణంగా ఎన్నికల ప్రక్రియ ఆలస్యమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 'సర్' ప్రక్రియ కొనసాగుతుండటంతో అధికారులు దానిపైనే ప్రధానంగా దృష్టి పెట్టారు. అక్టోబర్ 19 నాటికి ఆ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉండటంతో, ఆ తర్వాత కొంత సమయం తీసుకుని డిసెంబరులో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. వాతావరణ పరిస్థితులు, పరిపాలనా సన్నద్ధత, ప్రజలకు ఇబ్బందులు తగ్గించే అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే ఎన్నికల షెడ్యూల్‌పై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## అధికారులు..మేమే లోకల్...

హైదరాబాద్ : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమం సందర్భంగా అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అలిగి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ముఖ్య అతిథి అయిన దానం రాకుండానే అధికారులు లక్కీ డ్రా నిర్వహించడంతో అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఆ వ్యవహారంపై మీడియా సమావేశం ఏర్పాటు చేసిన దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాత బస్తీ ఎమ్మెల్యేల లాగా అధికారులపై దాడి చేస్తేనే వారు మాట వింటారు అంటే అలా చేయడానికి రెడీ అని ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. అంతేకాదు, ప్రభుత్వ అధికారులను కొట్టడం తనకు కొత్తేమీ కాదని, అది తనకు అలవాటేనని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. గతంలో ఒక ప్రభుత్వ అధికారిని కొట్టి జైలుకు కూడా పోయానని మీడియా ముందే ఆయన వ్యాఖ్యానించడం విశేషం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని, లబ్ధిదారుల జాబితాలో తన నియోజకవర్గం వారు కాకుండా బయటివారు ఉన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, హౌసింగ్ బోర్డు ఎండీ గౌతమ్ తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఆయన అన్నారు. ఆయన వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తానని, అసెంబ్లీలో కూడా ఈ వ్యవహారం గురించి ప్రస్తావిస్తానని చెప్పారు. రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అధికారులు ప్రొటోకాల్ పాటించాలని అన్నారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు?దానం నాగేందర్ లోకల్ అంటూ ఇడియట్ లో రవితేజ మాదిరి డైలాగ్ చెప్పారు దానం. ప్రభుత్వంపై అసంతృప్తి లేదని, తన వ్యాఖ్యలను వక్రీకరించొద్దని స్పష్టం చేశారు. ఎక్కడో కుట్ర జరుగుతోందని, అధికారుల ప్రవర్తన బాగోలేదని, దాని వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని అన్నారు.

**కాక రేపుతున్న సీపీఐ కామెంట్స్**

'తెలంగాణ క్యాబినెట్ లో మంత్రులకు పూర్తి స్థాయి స్వేచ్ఛ లేదు. దీంతో పనులు జరగడం లేదు. మంత్రులకు వారి శాఖలపై పూర్తి స్థాయి అధికారం, హక్కులతో పనిచేసే కల్పించాలి. వారికి స్వేచ్ఛ ఇవ్వకుంటే కొత్త సమస్యలు తెర మీదకు వస్తాయి. వారికి డబ్బులు విడుదల చేసే హక్కు లేదు. దానికి వారు ఆర్థిక శాఖ చుట్టూ తిరుగుతున్నారు. నా నియోజకవర్గానికి నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు పనులను ఆమోదించినా ఆర్థిక శాఖ నిధులు విడుదల చేయడం లేదు' అని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రెండున్నరేళ్లుగా ఇదే సాగుతుందని, ఒక్క పని కూడా ముందుకు వెళ్లడం లేదని, నేను కాంగ్రెస్ మిత్రపక్షం సీపీఐ ఎమ్మెల్యేను కాబట్టి నేను ప్రభుత్వాన్ని బలంగా విమర్శంచలేను. అలాగని మౌనంగాను ఉండలేను. మంత్రులు నా సౌమ్యతను తీసుకుని వ్యవహరిస్తున్నారు అని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు పనులు వారి శాఖలకు సంబంధించిన పనులను ఆమోదించినా వాటికి ఆర్థికశాఖ నిధులు మంజూరు చేయక పోవడం మూలంగా పనులు ఆగిపోతున్నాయని ఆయన అంటున్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో సీపీఐ కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లింది. ఈ ఎన్నికల్లో కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీ చేసి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు మీద 26 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు 37,555 ఓట్లు సాధించి మూడో స్థానానికి పరిమితం అయ్యాడు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు మూలంగా మిత్రపక్షంగా ఉన్నప్పటికీ అభివృద్ధి నిధులు, రహదారులు, సింగరేణి ఉద్యోగాలు, భూ సమస్యలు, ఉద్యోగుల డీఏ, ఆర్టీసి వంటి అంశాలలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రభుత్వానికి బయట నుండి మద్దతు ఇస్తూనే వివిధ సమస్యలపై పార్టీ పరంగా గళం ఎత్తుతూనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలోని వామపక్ష వాదులతో కలిసి పనిచేశారు. 1952లో దేశంలో సీపీఐ సాధారణ ఎన్నికల్లో రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. 1964లో కమ్యూనిస్టులు సీపీఐ - సీపీఎంలుగా విడిపోయిన తర్వాత కాంగ్రెస్ పో కలిసి నడిచేందుకు సీపీఐ మొగ్గుచూపింది. 1980, 1985, 1994 ఎన్నికల్లో సీపీఐ టీడీపీతో పొత్తు పెట్టుకుంది. 2004లో సీపీఐ, సీపీఎంలు కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని 15 స్థానాల్లో గెలిచాయి. తెలంగాణ - ఆంధ్ర విడిపోయిన తర్వాత వామపక్షాలు రెండు రాష్ట్రాల్లో బలహీనపడ్డాయి. 2023 ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాలలో కొత్తగూడెం నుండి కూనంనేని ఒక్కరే సీపీఐ నుండి గెలవడం గమనార్హం.

# సంపాదకీయం

## పెళ్లి పెటాకులు ఎందుకు అవుతున్నాయి..

మనదేశంలో వివాహేతర సంబంధాలు పెట్టుకుంటున్న వారి సంఖ్య అధికంగానే ఉంది. ప్రతిరోజూ వార్తల్లో అక్రమ సంబంధాల కోసం భర్తలను చంపేస్తున్న భార్యల గురించి వింటూనే ఉన్నాము. ఎందుకిలా జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తిట్టుకుంటూ ఉంటాము. అయితే దీని వెనక అనేక సామాజిక, మానసిక, ఆర్థిక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక వయసు దాటాక ఆ వ్యక్తులు ఎదుర్కొనే పరిస్థితులు, మారుతున్న జీవనశైలి.. అన్నీ కలిపి వారిని అక్రమ సంబంధాల వైపు ఆకర్షితులయ్యేలా చేస్తాయని చెబుతున్నారు. పెళ్లయిన తర్వాత జీవితాంతం ఒక్క జీవిత భాగస్వామితోనే ఉండాలన్నది భారతీయ సాంప్రదాయం. కానీ పెళ్లైన పదేళ్ల తర్వాత ఎక్కువ మంది తమ భాగస్వాములను మోసం చేస్తున్నారు. పురుషులు మాత్రమే కాదు మహిళలు కూడా ఇలాంటి పనులు అధికంగానే చేస్తున్నారు. ముఖ్యంగా 35 నుంచి 40 ఏళ్ల లోపు ఉన్న మహిళలు అక్రమ సంబంధాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుంది? దీనికి కారణాలేంటో కూడా వివరిస్తున్నారు నిపుణులు.ఆ మధ్య మియాపూర్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ట్యాంక్ బండ్ మీద నుంచి దూకేసి ఆత్మహత్య చేసుకున్నాడు. దీని వెనక ఒక బలమైన కారణం ఉంది. అతని భార్య ఇష్టానుసారంగా తిరిగేది. అనేక మందితో వివాహేతర సంబంధం పెట్టుకునేది. ఈ విషయం అతడికి తెలుసు. వివాహం జరిగి.. పిల్లలు ఉండడంతో భార్య చేసిన తప్పులను అతను క్షమించాడు. చివరికి ఆమె తన ప్రియుళ్ళను ఇంటికి తీసుకురావడం మొదలుపెట్టింది. వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు వీడియోలు షూట్ చేయించుకుని.. వాటిని చూస్తూ ఆనందించేది. అయితే ఆ వీడియోలు బయటికి రావడంతో ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడు.కేవలం ఇది అతని స్టోరీ మాత్రమే కాదు. సమాజంలో చాలామంది మగాళ్ల పరిస్థితి ఇప్పుడు ఇలానే మారిపోయింది. ఓ టీవీ ఇంటర్వ్యూలో ఓ మహిళ మానసిక విశ్లేషకురాలు సంచలన విషయాలను వెల్లడించారు. ఒకప్పుడు మగవాళ్ళు వివాహేతర సంబంధాలు పెట్టుకునేవారని.. ఆ సంబంధాలను వారు స్టేటస్ సింబల్ లాగా భావించే వారిని.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని.. మగవాళ్ళ స్థానంలోకి ఆడవాళ్లు వచ్చేసారని ఆమె చెప్పేసింది. తన వద్దకు వచ్చే వారిలో ఎక్కువ శాతం కేసులు ఇవే ఉన్నాయని ఆమె చెప్పడం ఆందోళన కలిగిస్తోంది.పైగా నేటి కాలంలో 90% భర్తలు ఇలానే ఉన్నారని.. తమ భార్యలు వివాహేతర సంబంధాలు పెట్టుకున్నప్పటికీ సర్దుకొని ఊరుకుంటున్నారని ఆమె చెప్పుకొచ్చింది. అప్పటికే పెళ్లి కావడం.. పిల్లలు కూడా పుట్టడంతో.. భార్య ఎన్ని తప్పులు చేసిన సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండిపోతున్నారని.. పిల్లల కోసం అన్నింటినీ త్యాగం చేస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు వాపోయింది. భార్యలు ఎన్ని తప్పులు చేసినా సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండి పోవడం వల్ల.. కొంతమంది రెచ్చిపోతున్నారని.. విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు చెప్పుకొచ్చింది. ఇష్టానుసారంగా తిరిగే మహిళలు కౌన్సిలింగ్ ద్వారా కూడా మారే అవకాశం లేదని ఆ మహిళ విశ్లేషకురాలు వాపోయింది. మరో వైపు పురుషుల శృంగార సామర్థ్యంపై నిర్వహించిన ఓ తాజా సర్వేలో విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పురుషుల్లో సగం మంది అంగస్తంభన సమస్యలతో బాధపడుతున్నారట. 50 ఏళ్ల లోపు ఉన్న పురుషుల్లో 50 శాతం మంది ఈ సమస్యతో సెక్స్‌ను ఎంజాయ్ చేయలేకపోతున్నారని తేలింది. లండన్‌లోని కింగ్స్ కాలేజీ పరిశోధకులు నిర్వహించిన సర్వేలో.. పురుషుల లైంగిక సామర్థ్యం రోజు రోజుకు తగ్గిపోతోందని వెల్లడైంది. వాళ్లు నిర్వహించిన సర్వేలో బ్రెజిల్‌లోని పురుషుల్లో 40 ఏళ్లలోపు వాళ్లలో.. 35.6 శాతం మంది 18-25 వయస్కులు అంగస్తంభన సమస్యతో మదనపడుతున్నారు. 30.7 శాతం మంది 26-40 ఏళ్ల వయస్కులు ఈ సమస్యతో మానసికంగా కుంగిపోతున్నారు.రోజూవారీ జీవితంపై పడిన ప్రభావమే.. ఈ సమస్యకు కారణమని, ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి వల్ల దీని బారిన పడుతున్నారని తేలింది. హృద్రోగ సమస్యలు, మతిమరుపు, అకాల మరణం లాంటివి కూడా ఏర్పడుతున్నాయని పరిశోధకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 2025 నాటికి 322 మిలియన్ల పురుషులు అంగస్తంభన సమస్యను ఎదుర్కొంటారని వెల్లడించారు. 1995లో ఆ సంఖ్య 152 మిలియన్లుగా ఉండేది. యూకేలో 11.7 మిలియన్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని, ప్రతి 8 మందిలో ఒకరు బాధితులేనని పేర్కొన్నారు.లైఫ్ స్టైల్ మార్చుకుంటే ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చని తెలిపారు. బరువు తగ్గడం, ధూమపానానికి దూరంగా ఉండటం, ఆరోగ్యకర ఆహారం తినడం, ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్ల అంగస్తంభన సమస్యలను దూరం చేసుకోవచ్చని వివరించారు.ఇటువంటి మనసు కలిగి ఉన్నవాళ్లు పిల్లల్ని కూడా సరిగా పెంచలేరని.. పిల్లలపై కూడా ఆ ప్రభావం పడుతుందని ఆ మహిళ విశ్లేషకురాలు వివరించింది. ఇటువంటి వాళ్లను సాధ్యమైనంతవరకు మార్చేందుకు భర్తలు ప్రయత్నించాలని.. లేనిపక్షంలో దూరంగా ఉండటమే మంచిదని ఆమె చెప్పుకొచ్చారు. తమ సంబంధాలకు అడ్డుపడే వారిని ఏదైనా చేసే మనస్తత్వం ఇటువంటి మహిళల్లో ఉంటుందని.. అటువంటి మహిళలకు గట్టి గుణపాఠం చెబితేనే బాగుంటుందని ఆ మహిళా విశ్లేషకురాలు చెప్పింది. ఆమె మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది.దంపతుల్లో చాలామందికి ఇతరులతో తమ జీవిత భాగస్వామిని పోల్చి చూసుకునే బలహీనత ఉంటుంది. తాను ఆశించినట్టు భర్త లేడనో, సంసార సుఖం విషయాన్ని పట్టించుకోవడం లేదనో అసంతృప్తికి లోనవుతుంటారు. ఈ అసంతృప్తిలో వివాహేతర సంబంధాల ఉచ్చులో పడుతుంటారు. విషయం బయటపడ్డాక కాపురాలు కూలుతుండటం ఇటీవల కాలంలో ఎక్కువైంది. వివాహేతర సంబంధాలు విభేదాలకు కారణమై చివరికి విడాకుల వరకు వెళ్తున్నాయి. ఇష్టపడి పెళ్లి చేసుకున్న వారిలోనూ ఈ సమస్య ఉండటం, అదీ పెళ్లయ్యాక గోల్డెన్ పీరియడ్‌గా చెప్పుకునే మూడేళ్లలోపే ఈ సమస్యలు రావడం గమనార్హం. ఓ సర్వే ప్రకారం మన దేశంలో ఏటా విడాకులు తీసుకుంటున్న జంటలు 13 లక్షల 60 వేల మంది వరకు ఉన్నారని అంచనా. విడాకులు తీసుకుంటున్న వారిలో విడిగా ఉండేందుకు ఇష్టపడుతున్న మహిళల సంఖ్య అధికం. ఈశాన్య రాష్ట్రాల్లో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. మిజోరాంలో విడాకుల కేసులు అధికంగా ఉంటున్నాయి. అలాగే కులాంతర వివాహాలు అక్కడే ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలా ఒంటరిగా ఉండే మహిళలు కూడా పరాయి పురుషుని సాన్నిహిత్యాన్ని కోరుకుంటున్నారు.

# పాలకులా? ప్రజలకు శత్రువులా?




దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏండ్లు అయింది. మొదటి రెండు తరాల రాజకీయ నేతలతో చాలామంది స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నవారు, మిగతావారు ఆ
సమరాన్ని చూసి ప్రేరణ పొందినవారు, ఇంకొంతమంది ఉన్నత విద్యావంతులు దేశంలో ఎన్నికల్లో పాల్గొని వివిధ రంగాలను స్థాపన నుంచి ప్రగతి మార్గంలో నడిపారు. అయితే మూడో తరం నాయకులు వచ్చినప్పటి నుంచి దేశ ప్రగతి అంత వేగంగా జరుగలేదు. దానికి ముఖ్యంగా రెండు కారణాలు పేర్కొనవచ్చు.
అసలు నరేంద్రమోదీ
చేసిన మొట్టమొదటి నోట్ల రద్దుతోనే ప్రజలు ఆ పాలన ఎలా ఉంటుందో తెలుసుకోవాల్సింది. ఉగ్రవాదుల దాడులు తగ్గలేదు. నోట్ల రద్దు వల్ల రోడ్డు పక్కన సరుకులు అమ్ముకునేవాళ్లు, చిరు వ్యాపారులు 35 లక్షల మంది ఉపాధి కోల్పోయారు.

ఒకటి ప్రగతికి ముఖ్యమైన అంశం వనరులకు తగిన జనాభా ఉండటం. అయితే ఆ అంశం గురించి 1970 వరకు జాగ్రత్త తీసుకోకపోవటంతో 1947లో 34 కోట్ల జనాభా కాస్తా చాపకింద నీరులా 1960 నాటికి 55 కోట్లకు పెరిగింది. సామాన్య ప్రజల ప్రగతికి ముఖ్యమైన విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో జనాభా, వనరులు సరైన నిష్పత్తిలో లేకపోయాయి. ఈ ప్రమాదాన్ని గుర్తించగలిగినా అప్పటికే స్వాతంత్ర్యం ఎంతమంది ఎంత కష్టపడితే వచ్చిందో తెలియని తరంలోంచి నాయకులు ఎన్నికలు గెలిచి పరిపాలకులయ్యారు. ఆ విలువ తెలియకపోవటం ఒక కారణమైతే, దేశ వనరుల వల్ల లభించిన ధనరాశులు వారిలో దురాశను పెంచి, అవినీతి పెరిగింది. దీనికి ముఖ్య కారణం రాజకీయ నాయకులకు కనీస విద్యా స్థాయి ఉండాలన్న నిబంధన లేకపోవటమే. రెండవ కారణం విద్యారంగంలోని లోపాలు. భారత దేశ సంస్కృతిని అనుసరించి విధానాలను ఏర్పరచకుండా, నెహ్రూ కాలం నుంచే పాశ్చాత్య విద్యావిధానాలు అనుకరించటంతో అవి చదువుకున్న వారిని కూడా వ్యక్తిత్వం, విలువలు కలిగిన వారిగా తీర్చిదిద్దలేకపోయాయి. రాజ్యాంగంలో కూడా ఎన్నికయిన అభ్యర్థుల మీద ఐదేండ్ల వరకు ప్రజలకు ఏ విధంగానూ జవాబుదారీతనం వహించే నిబంధనలు లేకపోవడంతో, అవినీతి, బంధుప్రీతి, అక్రమాలు విపరీతంగా పెరిగాయి. దానికితోడు 1970 నుంచి వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేసి తాము లాభపడటంతో నిష్ణాతులైపోవడం అత్యంత శోచనీయం! అయితే 1947 నుంచి, జనతా పార్టీ తక్కువ కాలం, కాంగ్రెస్ ఎక్కువ కాలం కేంద్రంలో రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో కొంత ఆయా అంశాల్లో నిపుణులను అధికారులుగా నియమించటం, ఈ రాష్ట్ర పరిపాలనలో కేంద్రం కొంత వారికి స్వేచ్ఛనివ్వడంతో, రాష్ట్రాల స్థాయిలో మంచి నాయకులు వచ్చినప్పుడు కొంత అభివృద్ధి జరిగింది. ప్రజాభిప్రాయానికి కొద్దిగా పాలకులు తలవంచేవారు. 2014 ముందు దేశంలో జరుగాల్సినంత అభివృద్ధి జరుగకపోయినా, మరీ దేశం వెనుకబడిపోయిందని కూడా అనలేం. అయితే పాలకులకు దూరదృష్టిలేక సరైన నిబంధనలతో ఉన్నత విద్యావంతులను దేశంలో ఒక పదేండ్లయినా సేవ చేయాలన్న చిన్న నిబంధన కూడా విధించకపోవడంతో అమితంగా మేధోవలస జరిగి, దేశం నష్టపోయింది.


ఇక 2014 నుంచి కృతయుగంలోని హిరణ్యకశిప, హిరణ్యాక్షులు గుర్తువచ్చేటట్టుగా ఒకే పార్టీ కేంద్రంలో పరిపాలన చేస్తున్నది. హిరణ్యాక్షుడు భూమిని చుట్టచుట్టి అధోలోకంలోకి విసరబోతే, హిరణ్య కశిపుడులాగా ప్రస్తుత ప్రధానమంత్రి గుడి కట్టించుకుని పూజలందుకోబోతున్నారు. అంతేకాదు, ఆ భూమి మీద సంపద అంతా తన ఆత్మీయులకు దోచిపెడుతున్నారు. 2014 నుంచి పాలకులకు, ప్రజలకు మధ్య సంబంధాలు తెగిపోయాయి. పార్లమెంట్ సమావేశాల్లో ఈ 12 ఏండ్లలో ప్రజాహిత రంగాలైన విద్య, వైద్యం, వ్యవసాయం వంటి వాటి మీద చర్చ లేదు. పాలకులు వారు చేయదలచుకున్న పనులకు, అక్రమాలతో సంపాదించిన ప్రజా నాయకుల పశుబలంతో ఆమోదం తెచ్చుకుని తమ లాభాలు చూసుకుంటూ పాలన చేస్తున్నారు. దేశంలోని ఏ ఒక్క విషాద ఘటన, ప్రకృతి వైపరీత్యాలు, నేరాలు, అన్యాయాలు, బలవంతుల దాష్టీకాలు తమకు సంబంధించినవి కాదన్నట్టు ప్రవర్తిస్తున్నారు. మీడియా మొత్తం 'మోడియా' అయిపోయింది. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ కూడా ప్రజలకు కాకుండా రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నాయి.

ప్రజాస్వామ్యంలో ఉన్న ఒకే ఒక ఆయుధం 'ఓటు'. అది ఆ వ్యవస్థ కూడా అవినీతికూపం అవటంతో ఎవరి ఓటు వారు స్వతంత్రంగా వేసుకునే వీలు లేకుండా పోయింది. ఇప్పుడు కేంద్రంలో, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో పాలకులు సామాన్య ప్రజలకు శత్రువుల్లా పరిపాలిస్తున్నారు. ఎదురు తిరిగినవారు సజీవంగా ఉంటారన్న ఆశ లేకుండా కేవలం నియంతల పాలన సాగుతున్నది. ఇక ప్రతిపక్షాల్లో గెలిచిన నాయకులను గాడిదల వేలంలో (ఇది వరకు హార్స్ ట్రేడ్ అనేవారు) కొనేయటం, లొంగకపోతే కేసులు పెట్టటం వంటివి సామాన్య ప్రజలకు సంబంధంలేకపోయినా, వ్యవస్థ ధ్వంసమయిపోతున్నది. సామాన్యుల దగ్గర దోపిడీ, ధరల విపరీత పెరుగుదల, జీఎస్టీలు కలిపి వారి బతుకులు ఛిద్రమవుతున్నాయి. 2014 వరకు 19 కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉంటే, విశ్వగురు పాలనలో ఇంకో 20 కోట్ల మంది మధ్య తరగతి నుంచి కిందికి జారి, వారిలో కలిసి మొత్తం 39 కోట్ల మంది సరైన భోజనం ఒక్కపూటకు కూడా నోచుకోకుండా ఉన్నారు.
అసలు నరేంద్రమోదీ చేసిన మొట్టమొదటి నోట్ల రద్దుతోనే ప్రజలు ఆ పాలన ఎలా ఉంటుందో తెలుసుకోవాల్సింది. ఉగ్రవాదుల దాడులు తగ్గలేదు. నోట్ల రద్దు వల్ల రోడ్డు పక్కన సరుకులు అమ్ముకునేవాళ్లు, చిరు వ్యాపారులు 35 లక్షల మంది ఉపాధి కోల్పోయారు. మోదీ చెప్పిన విషయం ఒకటి 40,000 శౌచాలయాలు కట్టామని. పోనీ కట్టినా 90,000 పాఠశాలలు మూసిన వారి మేధాస్థాయి ఎంతలో ఉందనుకోవాలి? ఇక ఆయనకు మిత్ర, శత్రు, మిత్రుడు చంద్రబాబు, ఆయన అనుంగు శిష్యుడు రేవంత్‌రెడ్డి గురించి ఒక్క విషయం చెప్పుకొంటే చాలు. పెద్ద స్కీములు ప్రకటించటం, వాటికి ఎట్లాగో గ్రాంట్లు తెప్పించుకుని తమ జేబులో వేసుకోవటం. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి కొద్దిగా నయం. తను సంపాదిస్తున్న కోట్ల రూపాయల అక్రమ ధనంలో కొంత తన సోదరులకు ఇస్తాడు. ఇదీ ఈ ముగ్గురి ప్రజాపాలన. ఈ పదానికి అర్థం ఏమిటంటే, 'మా ఇష్టం వచ్చినట్టు మేం దోచేస్తాం, ప్రజలు వారి సంగతి వారే చూసుకోవాలి' అని. ఇక ప్రజలే జాగ్రత్త పడాలి!ఖుఎఖుఖుఅస్త్రఅం ఓ ఖుశ్రీవష్ఙఅశీఅం

**కొన్ని ఉదాహరణలు చూద్దాం**

1. మణిపూర్‌లో స్త్రీలకు జరిగిన అవమానానికి, అది చేసిన నాయకుల దాష్టీకానికీ ఈ రోజు దాకా సరిదిద్దటం కాదు కదా, ప్రధానమంత్రి, ఆ రాష్ట్ర బీజేపీ మంత్రులు ముఖాలు చాటేయడం అవసలు ఎవరికీ అర్థం కాని విషయం.
2. వ్యవసాయంలో కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చేలా చేసిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా వ్యవసాయదారులు, రైతులు ఏడాది కంటే ఎక్కువకాలం (378 రోజులు) రోడ్ల మీదే కూర్చుని నిరసన తెలిపారు. పాలకులు అన్నం తింటారో, డబ్బే తింటారో తెలియదు కానీ, ఒక్కరోజు వారి దగ్గరకు వెళ్లి సమస్య గురించి చర్చించలేదు. ఆ సమయంలో 750 మంది రైతులు మరణించారు. అయినా దున్నపోతులకు చినుకు మీద పడ్డట్టు కూడా కాలేదు.
3. అంతర్జాతీయ ఖ్యాతి చెందినవారూ, ఇంకా ఆ పోటీల్లో పాల్గొనాలని ప్రయత్నిస్తున్నవారూ యువతులు తమ రంగంలో అధికారి అయిన బ్రిజ్‌భూషణ్ అనే నికృష్టుడు తమను లైంగికంగా వేధిస్తున్నాడని ఢిల్లీ జంతర్ మంతర్‌లో నిరసన చేపట్టారు. వారికి సమాధానం చెప్పకపోగా, అతని మీద చర్య తీసుకోవాల్సిన పాలకులు అతనికి సన్మానాలు చేశారు, నిరసన తెలుపుతున్న ఆ యువతులను పోలీసులు ఈడ్చిపారేశారు. అయినా గుజరాత్‌లో బిల్కిస్ బానో అనే గర్భిణి మీద పది మంది అత్యాచారం చేసి, గర్భస్థ శిశువును, ఆమె మూడేండ్ల కూతురునే కాకుండా, 11 మంది ఆమె కుటుంబ సభ్యులను అడ్డంగా, నిలువుగా నరకగలిగిన కార్యకర్తలున్న నాయకులకు మనుష్య గుణాలున్నాయని అనుకోవాలా? రాక్షసులని అనుకోవాలా?
4. ఆంధ్రప్రదేశ్, బెంగాల్‌లో ఎన్నికలయ్యాక ఈవీఎంలను ఎందుకు తగలబెట్టారో బీజేపీ చెప్పగలదా?

# తెలుగు ఎంపీలు మరీ ఇంత దారుణమా...



**న్యూఢిల్లీ :** లోక్ సభ రాజ్యసభ ఎంపీలకు తమ నియోజకవర్గాలలో ఖర్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుంది. అలా వచ్చిన నిధులను సకాలంలో ఖర్చు చేయకపోతే మురిగి పోతాయి. లోక్ సభ సభ్యులకు సొంత నియోజకవర్గంగా పార్లమెంట్ పరిధి ఉంటుంది. ఇక రాజ్యసభ సభులు అయితే నోడల్ జిల్లాను ఎంచుకుని అక్కడ నిధులను ఖర్చు పెట్టవచ్చు. వారు అవసరం అనుకుంటే ఎక్కడైనా నిధులు కేటాయించవచ్చు. మరి ఇంతలా కేంద్రం నుంచి నిధులు వస్తున్నప్పటికీ ఖర్చు విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల ఎంపీలు వెనకబడి ఉన్నారని నివేదికలు తెలియచేస్తున్నాయి. ఈ విషయంలో ఉత్తరాది రాష్ట్రాల ఎంపీలు ముందు వరసలో ఉన్నారని వారు తమకు కేటాయించిన నిధులను బాగానే ఖర్చు చేశారు అని నివేదికలు చెబుతున్నాయి.ఇదిలా ఉంటే కేంద్ర గణాంక కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం చూస్తే తెలుగు రాష్ట్రాలలో ఎంపీలు తక్కువగా ఎంపీ ల్యాడ్స్ ని ఖర్చు చేశారు అని తెలుస్తోంది. అందులో కూడా తెలంగాణకు చెందిన పలువురు ఎంపీలు తమ ఎంపీ ల్యాడ్స్ నిధులను అత్యంత తక్కువగా ఖర్చు చేశారని ఈ నివేదిక చెబుతోంది. దేశవ్యాప్తంగా చూస్తే ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగం సగటున 75 శాతం ఉండగా తెలంగాణ ఎంపీల సగటు కేవలం 23 శాతం మాత్రమే ఖర్చు చేసినట్లుగా నమోదైంది. రెండు సంవత్సరాల కాలంలో తమకు కేటాయించిన నిధులలో కేవలం పది శాతం కంటే తక్కువ ఖర్చు చేసిన ముఖ్య తెలుగు ఎంపీల జాబితా కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యుల ఎంపీ ల్యాడ్స్ నిధుల ఖర్చు వినియోగ శాతం జాతీయ సగటు కంటే చాలా తక్కువగా ఉంది అని అంటున్నారు. దీని మీద పౌర సమాజ ప్రాజెక్ట్ అయిన ఎంపవర్డ్ ఇండియన్ విడుదల చేసిన 2026 నాటి తాజా గణాంకాల ప్రకారం చూస్తే , ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మొత్తం 37 మంది ఎంపీలు అంటే లోక్ సభలో లోక్‌సభ రాజ్యసభ కలిపి కేటాయించిన నిధులు వాటి వినియోగ వివరాలు చూస్తే ఖర్చు తక్కువగానే చేసినట్లుగా ఉంది. మొత్తం 554.5 కోట్లు నిధులలో వినియోగ శాతం కేవలం 22.86 శాతంగా ఉంది.ఇదిలా ఉంటే ఎంపీ ల్యాడ్స్ నిధులు ఖర్చు చేసినా పోర్టల్ అప్‌డేట్ లోపాలు ఉన్నాయని ఎంపీల ఆఫీసుల నుంచి వస్తున్న మాటగా ఉంది. పనుల్లో జాప్యానికి ప్రధాన కారణాలు అనేకం ఉన్నాయని ఒటున్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పనులు పూర్తి కాకపోవడానికి బిల్లులు విడుదల కాకపోవడానికి గల కారణాలు ఉన్నయాని చెబుతున్నారు. అలాగే ఆమోదాల విషయంలో జాప్యం కూడా జరుగుతోందని అంటున్నారు. ఎంపీలు అభివృద్ధి పనుల కోసం సిఫార్సు లేఖలు ఇచ్చినప్పటికీ జిల్లా యంత్రాంగం వాటికి త్వరితగతిన పరిపాలనా అనుమతులు ఇవ్వకపోవడంతో పాటు నిర్వహణ సంస్థల నిర్లక్ష్యం కూడా ఉందని అంటున్నారు: మున్సిపల్ కార్పొరేషన్లు పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా వంటి ప్రభుత్వ అమలు సంస్థలు పనులను సకాలంలో పూర్తి చేయకపోవడం కూడా ఎంపీ ల్యాడ్స్ ఖర్చు విషయంలో కొంత వెంకబటుతనానికి కారణం అని చెబుతున్నారు. ఇక పోర్టల్ అప్‌డేట్స్ లో లోపాలూన్నయాని అంటున్నారు. క్షేత్రస్థాయిలో కొన్ని పనులు జరుగుతున్నప్పటికీ వాటి వివరాలను జిల్లా ప్రణాళిక అధికారులు కేంద్ర ప్రభుత్వ అధికారిక పోర్టల్‌లో సకాలంలో అప్‌లోడ్ చేయకపోవడం వల్ల కూడా నివేదికలలో ఎంపీలు తక్కువ ఖర్చు చూపిస్తోంది అని అంటున్నారు. ఏది ఏమైనా తెలుగు ఎంపీలు తమకు కేటాయించిన ఎంపీ ల్యాడ్స్ ని వేగంగా ఖర్చు చేస్తే వాటి ఫలితాలు అభివృద్ధి ఫలాలు అందరికీ చేరువ అవౌతాయని అంటున్నారు.

# చిరస్మరణీయుడు వైఎస్సార్

**ఆయన స్పూర్తితో ప్రజాపాలన: కాంగ్రెస్ నేతలు**

అగ్నిధార న్యూస్,(అంతర్గాం):

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని డీసీసీ ఉపాధ్యక్షుడు దీటి బాలరాజు అన్నారు. వైఎస్సార్ వర్ధంతి, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన సందర్భంగా అంతర్గాం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. దీటి బాలరాజు మాట్లాడుతూ.. వైఎస్సార్ హయాంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఈ ప్రాంతానికి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన స్పూర్తితోనే సీఎం రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. డీసీసీ అధికార ప్రతినిధి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ.. వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, 108 వంటి పథకాలతో పేదలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం అనేక ప్రాజెక్టులు నిర్మించిన మహనీయుడని కొనియాడారు. వైఎస్సార్, ఇందిరమ్మ స్పూర్తితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన



కొనసాగిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు.

**మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ..**

వైఎస్సార్ సంక్షేమం, అభివృద్ధిని ఆచరణలో చూపించి కాంగ్రెస్ పాలనకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారని అన్నారు. అదే స్పూర్తితో ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం తదితర కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దీటి బాలరాజు, పెండ్యాల మహేష్, ఉరిమెట్ల రాజలింగం, డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్యగౌడ్, రెండు మండలాల కోఆర్డినేటర్ గాడి సుధాకర్, ఏఎంసీ వైస్‌చైర్మన్ మద్దీ తిరుపతిగౌడ్, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత కందుల సంధ్యారాణి**

అగ్నిధార న్యూస్ (రామగుండం) :

ప్రముఖ సినీ నటుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను గోదావరిఖనిలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. పవన్ కల్యాణ్ అభిమాని సితకారి గంగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజాసేవలో పవన్ కల్యాణ్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలు పరస్పరం కేక్ తినిపించుకొని ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, తడగొండ నరసయ్య, చిలుక భారతి, మచ్చ విశ్వాస్, ఎల్తూరి సరిత, బోడకుంటి సుభాష్, మెరుగు నరేష్‌గౌడ్, ఊరగొండ అపర్ణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, పవన్ కల్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా వ్యతిరేకం

**ఆరు గ్యారంటీల అమలుపై బీజేపీ నేతల ప్రశ్నలు**

అగ్నిధార న్యూస్,(రామగుండం) :

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రచారం ఎక్కువగా.. ఆచరణ తక్కువగా ఉందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీల్లోనూ అనేకం అమలుకు నోచుకోలేదన్నారు. పేదల ఇళ్ల కూల్చివేత, దేవాలయాల తొలగింపు, చెట్ల నరికివేత వంటి చర్యలతో ప్రజల్లో ఆందోళన నెలకొందని పేర్కొన్నారు.

**ఆరు గ్యారంటీలపై ప్రశ్నలు**

మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500,



రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షలు, యువ వికాసం కింద విద్యా భరోసా, చేయూత పింఛన్‌ను రూ.4 వేలకు పెంపు వంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని సంధ్యారాణి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రచారాలను పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు సులువ లక్ష్మీ నరసయ్య, లేబర్ సెల్ జిల్లా కన్వీనర్ తడగొండ నరసయ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలుక భారతి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్, మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, మెరుగు నరేష్ గౌడ్, ఊరగొండ అపర్ణతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## టెండర్ లేకుండా ఖని సిమ్స్ క్యాంటీన్ నిర్వహణ?



**స్థానిక నిరుద్యోగులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్**

**ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్**

అగ్నిధార న్యూస్,( రామగుండం):

సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఖని సిమ్స్)లో క్యాంటీన్ నిర్వహణను ఎలాంటి బహిరంగ టెండర్ లేకుండా ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. కళాశాల ప్రారంభమై నాలుగేళ్లు గడిచినా స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించకుండా ఇతర ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్‌కు క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించడం అన్యాయమన్నారు. క్యాంటీన్ కేటాయింపులో రూ.10 లక్షలు చేతులు మారినట్లు ప్రచారం జరుగుతోందని, ఈ ఆరోపణలపై జిల్లా కలెక్టర్, వైద్య విద్యాశాఖ మంత్రి, డీఎంఈ అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరారు. క్యాంటీన్ నిర్వహణకు సంబంధించిన టెండర్ ప్రక్రియ, ఒప్పందం, నిబంధనలు, ప్రభుత్వానికి వచ్చే ఆదాయ వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఐదేళ్ల నిర్వహణకు ఒప్పందం జరిగిందా? జరిగితే ఏ నిబంధనల ప్రకారం కేటాయించారో అధికారులు స్పష్టం చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా కేటాయింపు జరిగినట్లు తేలితే ప్రస్తుత నిర్వహణను నిలిపివేసి పారదర్శకంగా టెండర్లు నిర్వహించి స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని మద్దెల దినేష్ కోరారు. ఈ అంశంపై డీఎంఈ, వైద్య శాఖ మంత్రి కార్యాలయాలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

## నిరసనకు ఉమ్మడి గండీడ్ బీఆర్ఎస్ శ్రేణులు



**కాంగ్రెస్ పార్టీని గద్య దించడం ఖాయం**

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**

**420 హామీలపై కాంగ్రెస్ పాలనలో హామీల అమలు శూన్యం**

అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఉమ్మడి గండీడ్ మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలు, ఆరు గ్యారంటీల అమలు తీరును బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మహేష్‌రెడ్డి ఆరోపించారు. రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 420 హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ పరిగి పట్టణంలో 420 మీటర్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, రానున్న రోజుల్లో పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై మరింత విస్తృతంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమానికి ఉమ్మడి గండీడ్ మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఉమ్మడి మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దిడ్డి కాడి గోపాల్, మాజీ మండల అధ్యక్షుడు బిక్షపతి, రఘు యాదవ్, పెంట్యా నాయక్, సాయిరెడ్డి, తిరుమలరెడ్డి, బి.రాజు, చిన్నారెడ్డి, డి.వెంకటేష్, జిన్నారం గోపాల్, అడివయ్య, .రాజుగౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవితపై అనుచిత పోస్టులపై చర్యలు తీసుకోవాలి



**పోలీసులకు తెలంగాణ రక్షణ సేన ఫిర్యాదు**

అగ్నిధార న్యూస్,(కరీంనగర్) :

తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర, అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కరీంనగర్ ఒకటో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) తదితర సామాజిక మాధ్యమాల్లో కవితను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన పోలీస్ కానిస్టేబుల్ కె.అనిల్‌పై శాఖాపరమైన విచారణ జరిపి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా నాయకురాలిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం మహిళా లోకాన్ని అవమానించడమేనన్నారు. వ్యాఖ్యల వెనుక ఉన్న వ్యక్తుల వివరాలను కూడా విచారణలో తేల్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి లింగంపల్లి నాగరాజు, అసెంబ్లీ ఇన్‌చార్జి అంకం శివరాణి, మానకొండూర్ ఇన్‌చార్జి చెన్నమల్ల చైతన్య, చొప్పదండి నాయకుడు మ్యాకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

**మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా గజ్వేల్

జగదేవపూర్ సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పలుగు గడ్డ గ్రామ మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి అన్నారు. బుధవారం మండలం లోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన నర్ర కర్ణాకర్ తండ్రి నర్సింలు అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చేరారు హాస్పిటల్ లో అధికంగా డబ్బులు ఖర్చు కాగా పలుగుగడ్డ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి సహకారముతో సీఎం సహాయ నిధికి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఆధ్వర్యంలో అప్లై చేసుకోగా వారికి సీఎం సహాయనిధి నుండీ మంజూరైన రూ.52,500/- రూపాయల చెక్కును పలుగు గడ్డ గ్రామ మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు



ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, బి అర్ ఎస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని కొనియాడారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అనంతరం లబ్దిదారుడు నర్రా కర్ణాకర్ మాట్లాడుతూ గ్రామ మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రవి కి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మేరు కులస్తులకు కుట్టు మిషన్లలో 50 శాతం ఇవ్వాలి

**మాజీ మంత్రి హరీశ్‌రావుకు మేరు సంఘం రాష్ట్ర నాయకుల వినతి**

అగ్నిధార న్యూస్,( రామగుండం) :



మేరు కులస్తులకు కుట్టు మిషన్ పథకంలో 50 శాతం యూనిట్లు కేటాయించాలని కోరుతూ మేరు సంఘం రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేరు సంఘం రాష్ట్ర నాయకుడు గంగాపురం కృష్ణ (కరాటే) మాట్లాడుతూ.. రెడీమేడ్ దుస్తుల విక్రయాలు పెరగడంతో సంప్రదాయంగా దుస్తులు కుట్టే మేరు కులస్తుల జీవనోపాధి దెబ్బతింటోందన్నారు. కుట్టు మిషన్ పథకంలో తమ కులస్తులకు ప్రాధాన్యం కల్పించి, మేరు మహిళలు పొందిన శిక్షణ ఆధారంగా 50 శాతం కుట్టు మిషన్లు అందించాలని హరీశ్‌రావును కోరినట్లు తెలిపారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి తమ కులానికి ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో రామగిరి నాగేశ్వర్, పొడిశెట్టి శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, జర్నలిస్టు గూడూరు లవన్‌కుమార్, పెండ్యాల కిషన్, రేణికుంట్ల శ్రీనివాస్, కాటారం నవీన్, రామగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండలంలోనీ నగర గడ్డ తండా గ్రామంలో తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో పరిశుభ్రపరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో అందుబాటులోకి తీసుకువచ్చిన జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో గ్రామాల్లోని తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరుస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ట్యాంకుల్లో కొంతకాలంగా పేరుకుపోయిన మురికి, వ్యర్థాలు, ఇతర అవశేషాలను ప్రత్యేక యంత్రాల ద్వారా తొలగించి ట్యాంకులను పరిశుభ్రంగా మార్చారు. అనంతరం ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. తాగునీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడటంతో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని, ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , సర్పంచ్ శారద సల్య,ఉప సర్పంచ్ ,లలిత శంకర్, మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని గ్రామస్తులు కోరారు.

# అఖిల చౌహాన్ కుటుంబానికి సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చొరవతో ఆర్థిక సాయం మంజూరు**

**అగ్నిధార న్యూస్‌మహమ్మదాబాద్/గండీడ్:**

గండీడ్: అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం పొందిన గండీడ్ మండలం పంచాంగల్ తండాకు చెందిన అఖిల చౌహాన్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చొరవతో ఈ సహాయం మంజూరు కావడంతో కుటుంబ సభ్యులకు కొంత ఊరట లభించింది.స్థానిక బీజేపీ నాయకుల ద్వారా అఖిల చౌహాన్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మేరకు మంజూరైన సహాయ నిధి చెక్కును ఎంపీ కార్యాలయంలో ఆయన వ్యక్తిగత సహాయకుడు సుమన్‌రెడ్డి, గండీడ్ మండల బీజేపీ నాయకుడు ప్రభునాయక్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా ప్రభునాయక్ మాట్లాడుతూ.. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా కృషి చేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని, అవసరమైన సమయంలో వారికి అండగా నిలవడం అభినందనీయమన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎంపీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో బీజేవైఎం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్‌రెడ్డి, బీజేపీ నాయకులు కృష్ణ, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.



# ప్రజా ప్రభుత్వంలో సుఖ సంతోషాలతో పేదలు

**అభివృద్ధి సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత**
**సామాజిక న్యాయం లక్ష్యంగా చర్యలు**
**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి**

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ దివంగత వైయస్సార్ సేవలు చిరస్మరణీయం కాగా, ఆయన ఇచ్చిన స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా ప్రభుత్వంలో పేద వర్గాలు సంతోషంగా ఉన్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజాహితం కోరుతూ ఆరు గ్యారంటీలు పకడ్బందీగా అమలు యచేయగా, సాహసోపేత, చారిత్రాత్మక నిర్ణయాలతో ఆయన ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా రూ రెండు లక్షల పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పెట్టుబడి సహాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల పంపిణీ, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, నూతనంగా నోటిఫికేషన్ల ప్రకటన, మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు, వడ్డీ రాయితీ, పేదలకు సన్న బియ్యం పంపిణీ తదితర వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. అలాగే నూతనంగా సకల వసతులతో పాఠశాలల ఏర్పాటు, పెన్షన్ల మంజూరి చేస్తూ అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ నాయకులు నాయిని యాదగిరి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్



మతిన్, మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సమీర్, నేతలు మొనగారి రాజు, రాములు గౌడ్, గుంటూకు శ్రీనివాస్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రజలు చల్లగా ఉండాలి

**రేకుల షెడ్ నిర్మాణానికి 5,00,000 ఐదు లక్షల చెక్కు అందజేత**
**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు**
**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి పట్టణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో, వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు, అనంతరం శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఆలయం వద్ద రేకుల షెడ్ నిర్మాణానికి 5,00,000 ఐదు లక్షల రూపాయలు తనవంతు సహకారంగా ఆలయ కమిటీ సభ్యులకు చెక్ రూపకంగా అందజేశారు. భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. అమ్మవారి సన్నిధిలో భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు రేకుల షెడ్ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ఆలయ కమిటీ కోరిక మేరకు అభివృద్ధికి తన సహకారం అందించడం జరిగిందని ఆలయాల అభివృద్ధికి తనవంతు తోడ్పాటు ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు,అమ్మవారి ఆశీస్సులతో కల్వకుర్తి ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు. అనంతరం పట్టణంలోని ఈధమ్మ మాంధాత బోనాల ఉత్సవాలలో కూడా పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవా భావాన్ని అభినందిస్తూ,ఆలయ అభివృద్ధికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపుతూ,అమ్మవారి ఆశీస్సులతో గొప్ప స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజాస్వామ్యానికి ఓటే పునాది..
# ప్రతి అర్హుడి ఓటును పరిరక్షించాలి

**గ్రామసభ లో పాల్గొన్న సర్పంచ్ తహసీల్దార్, ఎంపీడీఓ,**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని చీపునుంతల గ్రామంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరి బాధ్యత అని తహసీల్దార్ రమేష్ అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చీపునుంతల గ్రామంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ సమావేశానికి తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ సీతారావమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా పరిశీలన, అర్హులైన ఓటర్ల వివరాలు, అభ్యంతరాలు, సవరణలకు సంబంధించిన అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హమైన లేదా డబుల్ ఓట్లను గుర్తించి తొలగించే ప్రక్రియ కూడా పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గ్రామంలో నోటీసులు అందుకున్న 250 మంది వ్యక్తులు తమకు సంబంధించిన సరైన పత్రాలను అధికారులకు సమర్పించి, తమ వివరాలను పరిశీలనకు అందించాలని అధికారులు సూచించారు. ఎవరైనా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా సంబంధిత అధికారుల



దృష్టికి తీసుకురావాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ కుటుంబ సభ్యుల ఓటు వివరాలను కూడా పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులు, బీఎల్ఓలను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ ప్రత్యేక గ్రామసభలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, ఆర్ఐలు శ్రాన్ కుమార్, శ్రీకాంత్, జీపీఓ భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ గుమ్మడి రాజు, వార్డు సభ్యులు శ్రీరామ్, అంజమ్మ, బీఎల్ఓ పుష్ప, నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే 800 రోజులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిద్రలేని రోజులే

**ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలుపై బీఆర్ఎస్ పోరుబాట..**
**పరిగిలో 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నిరసన**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో అనేకం ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని బీఆర్ఎస్ పార్టీ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే 800 రోజులు నిద్రలేని రోజులేనని హెచ్చరించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరిగి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ 420 హామీలతో రూపొందించిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శించారు. అనంతరం పరిగి నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేల సాయం, మహిళలకు హామీ ఇచ్చిన తులం బంగారం, ప్రతి మహిళకు 2500, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు వంటి హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు బీమా, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీలు సీనియర్ నాయకులు పార్టీ ప్రెసిడెంట్లు సర్పంచులు యువ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా శ్రీగెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు..



**అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వంగూరులో నిర్వహిస్తున్న శ్రీ గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బ్రహ్మోత్సవాలకు హాజరై శ్రీ గెల్వలాంబ అమ్మవారిని దర్శించుకున్నారు, అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, నిర్వాహకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,శ్రీ గెల్వలాంబ మాత ఆశీస్సులు వంగూరు ప్రజలందరిపై సదా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని కోరుకుంటూ,అమ్మవారి బ్రహ్మోత్సవాలకు తనను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,ఆలయ కమిటీ చైర్మన్ నకిన మోని శేఖర్,వైస్ చైర్మన్ మురళీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, సీనియర్ నాయకులు మల్లేష్,సుమన్, చక్రవర్తి, సురేష్, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఘనంగా వైఎస్ఆర్ 17 వ వర్ధంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుస్తకాల రాహుల్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి బస్‌స్టాండ్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, సీనియర్ నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు కొల్లోజు రాజేష్ కుమార్, పసుల రమాకాంత్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, నాయకులు బాలు నాయక్, దామోదర్ రెడ్డి,బంగారి,సోఫి,రేష్మ,ముత్యాలు, జహంగీర్, భాస్కర్,ముక్తాదర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి నివాళులు

**చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళు లు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహానేత అని కొనియాడారు. ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ప్రత్యేకంగా రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి సామాన్య ప్రజలకు ఎంతో చేరువయ్యారని నాయకులు పేర్కొన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించే విధంగా పలు పథకాలను అమలు చేసిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ప్రజల కోసం చేసిన సేవలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో , సింగిల్ విండో డైరక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఆమనగల్లులో బిఆర్ఎస్ భారీ నిరసన

**రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపి..**
**ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తీసుకురావాలి**
**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు 33 నెలలు పూర్తయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి నియోజవర్గంలోని ఆమనగల్ పట్టణం నుండి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా పిలుపుమేరకు కదనభేరి పూరించారు. నియోజకవర్గంలోని ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడుగుల, చారగొండ మండలాల నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆమనగల్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి పెద్ద ఎత్తున మహిళలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని శ్రీ లక్ష్మి గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడమ సత్యం, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రజనీ సాయిచంద్, విజితా రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగించిందని ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో పడేయాలని జోస్యం చెప్పారు. ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డులను సభలో ప్రదర్శించారు. రైతు భరోసా, వరి పంటకు 500 బోనస్ రైతు కూలీలకు ఉపాధి హామీ నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాల బాకీ.. విద్యా భరోసా కార్డు విద్యార్థులకు స్కాలర్షిప్లు, కార్మికులకు మహిళలకు రూ. 2500 పెన్షన్ వృద్ధులు, బీడీ కార్మికులకు పెన్షన్ దివ్యాంగులకు పెన్షన్ పెంపు వంటి హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద తులం బంగారం విద్యార్థులకు స్కూటీ, ఫీజు రియంబర్స్మెంట్ బాకీ పడ్డ మొత్తం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందన్నారు. ఎన్నికల సమయంలో బాండ్ పేపర్ల పై అగ్ర నాయకుల సంతకాలతో హామీలు అమలుకు వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క దానిని నెరవేర్చలేదని ప్రజలకు ముఖం చూపించలేని స్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలకు మేలు చేయడం చేతకాక కెసిఆర్ కుటుంబం పై రేవంత్ అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి హామీని ఎగ్గొట్టిన ఘనత కాంగ్రెస్ దేనిని దుయ్యబట్టారు. కేసీఆర్ నాయకత్వంలోని పదేళ్లపాటు రాష్ట్రం అనేక రంగాల్లో దేశంలోనే నెంబర్ 1 గా నిలిచిందని గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ వెనుకంజలో ఉందన్నారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత విధ్వంసం అరాచకం అక్రమాలు తప్ప అభివృద్ధి లేదన్నారు. ప్రతి లబ్ధిదారుడికి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని పింఛన్ పెంపు నుంచి అనేక పథకాలకు సంబంధించి రావాల్సిన బాకీ డబ్బులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వైఫల్యాలను గడపగడపకు తీసుకువెళ్లాలని వారు కార్యకర్తలకు సూచించారు. పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు ఆమనగల్లులో సర్కార్ వైఫల్యాలపై కదన భేరి పూరించామన్నారు. హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఈనెల 5న కల్వకుర్తిలో రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు యువకులతో భారీ సమరభేరి పూరించడం జరుగుతుందని జయపాల్ యాదవ్, ఉప్పల వెంకటేష్ గుప్తా తెలిపారు. వెయ్యి రోజులు 33 నెలల పాలనలో దొంగల ముఠా రాష్ట్రాన్ని దోచుకుందని ఆయన అన్నారు. రాక్షస ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజాస్వామ్య



ప్రభుత్వాన్ని తీసుకురావాలని వారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కల్వకుర్తి నుండే కదనభేరి పూరించి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కనువిప్పు కలిగేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ కోసం బి ఫామ్ ఎవరికి ఇచ్చినా నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి కల్వకుర్తిలో కెసిఆర్ జెండాను ఎజెండాను గెలిపించాలని కోరారు. ముఖ్యంగా రైతు భరోసా, రైతు భీమా తో పాటు యూరియా, విద్యుత్ భూ సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని ఈ ప్రభుత్వ మెడలు వంచి సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు. విజితా రెడ్డి, జర్పుల దశత్ నాయక్, విజయ్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, అర్జున్ రావు, శంకర్ కంబాలపల్లి పరమేష్, గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, ఆమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాపిశెట్టి రామకృష్ణ, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ఎనుమల్ల రమేష్, మున్సిపాలిటీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నాగిళ్ల జగన్, ఎంగలి భాగ్యలక్ష్మి రఘు, పుల్లారెడ్డి అనుష శ్రీశైలం, దుడ్డు ఆంజనేయులు, యశోదమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, రమేష్ నాయక్, జోతయ్య, శ్రీనివాస్ యాదవ్, కుమార్, సైదులు గౌడ్, చుక్క నిరంజన్ గౌడ్, రాజు, ఖలీల్, భాస్కర్, కవిత, మంచుకొండ జగదీష్, ఆచాలీ, కిషోర్, వి సాయిలు, జహంగీర్, సతీష్, సురేష్, కోట శ్రీను, రంజిత్, తోట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాదులోని తమ నివాసంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలు, వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే స్వయంగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోందని, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామ పంచాయతీలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అదే విధంగా చంద్రధన గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని లబ్ధిదారుల నూతన గృహాలను ప్రారంభించారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ,చర్ల వెంకట్ రెడ్డి,అంజయ్య గుప్త,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ, కాంగ్రెసు పార్టీ జిల్లా నాయకులు భగవన్ రెడ్డి,రఘు రాములు, మాజీ సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ అజీజ్,ప్రదీప్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రదీప్ రెడ్డి ,తిరుపతి,చిత్తరంజన్, రాజేందర్ నాయక్,గ్రామ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మా భూములకు పట్టాలు ఇప్పించి న్యాయం చేయండి

**సింగరేణి భూసేకరణ సభలో రైతు మల్లేష్ వేడుకోలు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం) :**

గత 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇప్పించి న్యాయం చేయాలని రైతు జనగామ మల్లేష్ రెవెన్యూ అధికారులను కోరారు. బుధవారం జనగామలో నిర్వహించిన సింగరేణి భూసేకరణ సభలో ఆయన తన సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జనగామ శివారులోని 427 సర్వే నంబర్‌లో ఉన్న కొంత ప్రభుత్వ భూమిని తన తండ్రి కాలం నుంచి సుమారు 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నామని తెలిపారు. ఇంతవరకు పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాస్‌పుస్తకం కోసం పలుమార్లు రామగుండం మండల రెవెన్యూ అధికారులకు వినతిపత్రాలు అందించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. తనతో పాటు ఏళ్లుగా భూములను సాగు చేసుకుంటున్న నిరుపేద రైతులకు కూడా న్యాయం చేసి, అర్హత ఉన్న వారికి పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని అధికారులను కోరారు.



## రాబోయే 800 రోజులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు నిద్రలేని రోజులే

**ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలుపై బీఆర్ఎస్ పోరుబాట..**
**పరిగిలో 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నిరసన**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల్లో అనేకం ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని బీఆర్ఎస్ పార్టీ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే 800 రోజులు నిద్రలేని రోజులేనని హెచ్చరించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరిగి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ 420 హామీలతో రూపొందించిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీని ప్రదర్శించారు. అనంతరం పరిగి నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, పేదలు సహా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేల సాయం, మహిళలకు హామీ ఇచ్చిన తులం బంగారం, ప్రతి మహిళకు 2500, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు వంటి హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు బీమా, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పేద,



మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీలు సీనియర్ నాయకులు పార్టీ ప్రెసిడెంట్లు సర్పంచులు యువ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రహదారి పక్కనే ట్రాన్స్ఫార్మర్ ..! రక్షణ చర్యలేవి...?

**పెద్దపల్లి జిల్లాలో 27 సబ్ డివిజన్లో**
**18785 ట్రాన్స్ఫార్మర్లు.**
**ట్రాన్స్ఫార్మర్ల ....చుట్టూ కంచెలు కరువు.**
**ప్రమాదకరంగా మారిన ట్రాన్స్ఫార్మర్లు.**
**రహదారుల పక్కన జనావాసాల మధ్య భద్రత చర్యలు లేవు..**

**పెద్దపల్లి, అగ్నిధార న్యూస్:**

పెద్దపల్లి జిల్లాలో ఆ శాఖకు నిధులు లేకనో.. అధికారుల నిర్లక్ష్యమో, పట్టింపులేని తనమో తెలియదు కానీ, జిల్లాలో ఇక్కడ,అక్కడ అనే తేడా లేకుండా, ఎక్కడబడితే అక్కడ, ప్రధాన రహదారుల పక్కన, పంట పొలాల వద్ద, జనావాసాల మధ్య ప్రమాదకరంగా పొంచి ఉన్న, ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ కంచెలు, హెచ్చరిక బోర్డులు నిర్మించకుండా విద్యుత్ శాఖ అధికారులు గాలికి వదిలేశారు. జిల్లాలో 27 సబ్ డివిజన్ ల పరిధిలో 18785 ట్రాన్స్ఫార్మర్లు ఉన్నాయి. ఇందులో సింహభాగం ట్రాన్స్ఫార్మర్లు .. కంచెలు లేకుండా, హెచ్చరిక బోర్డు లేకుండా, చుట్టూ గడ్డి పెరిగి నిర్వహణ లోపంతో ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకుండా ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి.

**కానరాని రక్షణ కంచెలు, హెచ్చరిక బోర్డులు :**

నిబంధనల ప్రకారం ప్రతి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఇనుప కంచె, పైకి కనిపించేలా ప్రమాద హెచ్చరిక బోర్డు, అధికారుల పర్యవేక్షణ, భద్రత చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి. కానీ జిల్లాలో ఎక్కడ చూసినా ట్రాన్స్ఫార్మర్లకు అవేవి కనిపించవు. పొలాల వెంట తిరిగే రైతులు, పశువుల కాపర్లు, రోడ్ల వెంట వెళ్లే వాహనదారులు, ట్రాన్స్ఫార్మర్లను చూసి భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం రక్షణ చర్యలు లేకపోవడం వల్ల పొలాల్లోకి వెళ్లే రైతులు, పశువుల కాపరులు భయంతో వణికిపోతున్నారు.

**ప్రమాదం జరిగితే పరిహారం..!**

దురదృష్టవశాత్తు అనుకోని ప్రమాదం జరిగి ఎవరైనా మృతి చెందితే, ఎనిమిది లక్షల రూపాయలు, పశువులు గేదకు నలభై వేలు, మేకకు ఏడు వేల రూపాయలు విద్యుత్ శాఖ అధికారులు హడావుడిగా నష్టపరిహారం ప్రకటిస్తారు. కానీ ప్రాణ నష్టం జరగకముందే... రక్షణ కంచెలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పరిహారం కంటే ప్రాణ రక్షణ ముఖ్యమనే విషయాన్ని అధికారులు ఎందుకు విస్మరిస్తున్నారో తెలుపాలని రైతు సంఘా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాలకు హరించేలా ట్రాన్స్ఫార్మర్లు...**

పెద్ద బొంకూర్ నుండి కొలనూరు వెళ్లే దారిలో కొత్తపల్లి వద్ద రోడ్డు పక్కనే ట్రాన్స్ఫార్మర్ ఏళ్ల తరబడి ఉన్నప్పటికీ కనీసశీ రక్షణ కంచే,హెచ్చరిక బోర్డు లేకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. ప్రతినిత్యం వందలాదివాహనాలు, స్కూల్ పిల్లల బస్సులు ఈ దారి గుండా వెళ్తుంటాయి. దురదృష్టవషత్తు వాహనాలు అదుపుతప్పి రోడ్డును ఆనుకొని ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని ఢీకొన్నట్లయితే ఎంతటి ప్రమాదం వాటిల్లుతుందో చెప్పాల్సిన పనిలేదు. ఓదెల మండలం ఉప్పరపల్లి, కొత్తపల్లికీ వెళ్లే మధ్యలో రోడ్డు పక్కనే ట్రాన్స్ఫార్మర్ ఉండడం రక్షణ చర్యలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ప్రజల డిమాండ్:**

ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఎస్ ఈ వెంటనే స్పందించి, జిల్లాలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు తక్షణమే రక్షణ కంచెలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే విషయమై పెద్దపల్లి ఎస్ ఈ గంగాధర్ ను అగ్నిధార ప్రతినిధి చరవాణిలో వివరణ కోరగా.... ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల వద్ద రక్షణ చర్యలు చేపడతామ న్నారు. సబ్ డివిజన్ల వారీగా.. సమాచారం సేకరిస్తామన్నారు. ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ల వివరాలు తమకు నేరుగా తెలుపవచ్చన్నారు.







# బకాయిల వసూళ్లకు రెవెన్యూ రికవరీ యాక్ట్....

**డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిలను నెల రోజుల్లో వసూలు చేయాలి.**
**ఆస్తులను గుర్తించి, రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు చేపట్టాలి.**
**బకాయిల వసూళ్లకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలి.**
**తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు చర్యలు వేగవంతం చేయాలి.**

అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, సెప్టెంబర్-02



డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి ప్రభుత్వానికి రావలసిన బకాయిలను రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం పూర్తిస్థాయిలో వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... జిల్లాలో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు సంబంధించిన ఆస్తులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సదరు రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం విలువను రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం రికవరీ చేయాలని సూచించారు. డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లకు తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు సమన్వయంతో పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్ల ఆస్తుల వివరాలను పూర్తిస్థాయిలో గుర్తించి, బకాయిల రికవరీకి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించి, డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి మొత్తం బకాయిల మొత్తాన్ని నెల రోజుల్లోగా పూర్తిగా వసూలు చేయాలని స్పష్టం చేశారు. . డిఫాల్ట్ రైస్ మిల్లర్ల ఆస్తుల గుర్తింపు, రికార్డుల పరిశీలన, బకాయిల నిర్ధారణ తదితర అంశాల్లో సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బకాయిల వసూళ్లు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో బి. గంగయ్య, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# కవిత ఆ వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారా



**హైదరాబాద్ :** తెలంగాణా రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వైఖరి ఆమె రాజకీయ ధోరణి ప్రత్యర్థులను ఎంచుకునే విధానం అదే సమయంలో ఆమె చేస్తున్న విమర్శలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఆమె తన సొంత కష్టాలను జనంలో పెడుతూ కన్నీరు పెడుతున్నారు. ఆమె తనను బీఆర్ఎస్ ఎందుకు సస్పెండ్ చేసింది అని ప్రశ్నిస్తున్నారు. తండ్రి కేసీఆర్ కి తనకు మధ్య చిచ్చు పెట్టారంటూ కొందరు నేతల మీద విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేకించి రెడ్లను ఆమె టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. ఆమె ఎందుకు ఈ విధానాన్ని ఎంచుకున్నారు అన్నదే ఇపుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. సోషల్ మీడియా కోసమా : ఇదిలా ఉంటే కల్వకుంట్ల కవిత సోషల్ మీడియాలో ప్రచారం కోసం మాట్లాడుతున్నారు అన్న చర్చ సాగుతోంది. ఆమె ఏమి మాట్లాడాలనుకుంటున్నారు, ఏమి మాట్లాడుతున్నారు అన్నది అర్థం కావడం లేదని అంటున్నారు. ఆమె మాటలు ఆమె చేస్తున్న వ్యాఖ్యల మీద బయట ఇదే డిస్కషన్ అవుతోంది. కవిత ఎంపీగా చేశారు, ఎమ్మెల్సీగా చేశారు, కానీ ఆమె చేస్తున్న విమర్శలు కానీ రాజకీయ వ్యాఖ్యానాలు కానీ పరిణితి లేకుండానే చేస్తున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆమె ఏ రోజు ఎవరిని టార్గెట్ చేస్తారో కూడా అర్థం కావడం లేదని అంటున్నారు. ఒక రోజు ఆమె హరీష్ రావు మీద ఘాటు అయిన విమర్శలు చేస్తారు. ఆ మరుసటి రోజు హరీష్ రావుని క్షమిస్తాను అంటారు, ఆ వెంటనే మరో నేత మీద మండిపడతారు, ఇలా ఆమె చేస్తున్న విమర్శలకు విలువ ఉంటుందా అన్న చర్చ సాగుతోంది. ఇక కవిత హరీష్ రావుని తిడుతూ ఒక రోజు స్టేట్మెంట్ ఇస్తారు, ఆ మరుసటి రోజే సంతోష్ రావుని ఘాటుగా విమర్శిస్తారు. వీళ్లే నన్ను బీఆర్ఎస్ నుంచి బయటకు పంపించారు అని ఆమె అంటారు, ఇదంతా సోషల్ మీడియాలో మైలేజ్ కోసం ఆమె ఇలా మాట్లాడుతున్నారు అని అంటున్నారు. అయినా సరే ఆమె అనుకున్న మైలేజ్ రావడం లేదని కూడా వినిపిస్తోంది. తాజాగా ఆమె నిజామాబాద్ మీటింగులో మాట్లాడుతూ తాను హరీష్ రావుని సంతోష్ రావుని క్షమిస్తానేమో కానీ ప్రశాంత్ రెడ్డిని అసలు క్షమించను అంటూ హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ఆమె బాధ ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదని అంటున్నారు. కవిత మాట్లాడుతున్నది చూస్తే ఫక్తు ఫ్యామిలీ పంచాయతీగానే ఉంది. ఆమె బీఆర్ఎస్ నుంచి ఆ మధ్యన సస్పెండ్ అయ్యారు. ఈ రోజుకీ ఆమె అదే మాట మాట్లాడుతున్నారు. ఇదంతా జనంలో సానుభూతి కోసమే అని అంటున్నారు. అయితే అది రాకపోవడంతో ఆమె ఎవరెవరినో ముందు పెట్టి విమర్శలు చేస్తున్నారు. నిజానికి బీఆర్ఎస్ కేసీఆర్ ది. దాని వ్యవహారాలు మొత్తం చూస్తోంది కేటీఆర్. మరి ఒకరు తండ్రి అయితే మరొకరు అన్నయ్య, ఇలా సాగే ఫ్యామిలీ పంచాయతీలో ప్రశాంత్ రెడ్డికి కానీ మరొకరికి కానీ ఏమి సంబంధం ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కి ఎవరైనా కవిత గురించి చాడీలు చెబితే వింటారా, ఆయన ఎంతటి సీనియర్ నాయకుడో అందరికీ తెలుసు కదా అంటున్నారు. పైగా కుమార్తె గురించి తండ్రికి చెప్పే పరిస్థితి ఉంటుందా అని అంటున్నారు. తనను పార్టీ నుంచి బయటకు పంపాలన్నా ఉంచాలన్నా కేసీఆర్ కి కేటీఆర్ కే సర్వాధికారాలు ఉంటాయని ఆమెకు తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. కానీ వారిని వదిలేసి వేరే వాళ్లను అంటే లాభమేంటి అన్న ప్రశ్నలు వస్తున్నాయి. రెడ్లను దూరం చేసుకుంటే : తెలంగాణా రాజకీయాల్లో రెడ్లు బలమైన శక్తిగా ఉన్నారు. నిజానికి బీఆర్ ఎస్ రెండు సార్లు అధికారంలోకి రావడానికి రెడ్లు కూడా ప్రధాన కారణం అని చెబుతారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి పార్టీ పరంగానే ఓటు బ్యాంక్ ఉంది కానీ సొంతంగా సామాజిక వర్గం ఓట్లు ఎంత అన్న చర్చ వస్తోంది. అలాంటిది రెడ్ల మీద విరుచుకుపడితే కవిత కొత్త పార్టీకి కూడా లాభమేంటి అని అంటున్నారు. అయినా సరే కవిత ప్రతీ జిల్లా తిరుగుతూ అక్కడ రెడ్డి నాయకుల మీద నోరు పారేసుకుంటున్నారు అని అంటున్నారు. ఆమె ఈ మధ్యనే నల్గొండ జిల్లాకు వెళ్లి జగదీశ్వర రెడ్డిని అంటే ఆయన లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేశారు అని అంటున్నారు. ఆ తర్వాత ఆమె నుంచి నో కామెంట్ అన్నట్లుగా ఫుల్ సైలెంట్ అయిపోయారని చెబుతున్నారు. ఇక మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్ళి మరో రెడ్డి ఆయనను అంటే ఆయన కూడా ఘాటుగానే కౌంటర్ ఇచ్చేశారు. రాజకీయం చేయడం అంటే : ఇపుడు నిజామాబాద్ వెళ్ళి ప్రశాంత్ రెడ్డిని టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. నిజానికి కవిత తన పార్టీ బీసీల కోసం అని చెప్పుకుని తిరుగుతున్నారు కానీ బీసీలతో ఆమెకు సంబంధం ఏంటని బీసీ సంఘాలే ప్రశ్నిస్తున్నారు. రాజకీయం చేయడం అంటే ఇది కాదు కదా అని కూడా అంటున్నారు. తమ పార్టీ విధానాలు చెప్పుకోవాలి, నిర్మాణాత్మక విమర్శలు చేయాలి, అధికార పార్టీ తప్పులు ఉంటే ఎత్తి చూపాలి కానీ తమ కుటుంబ పంచాయతీలు జనంలో ఎత్తుకుని కన్నీరు పెట్టినా లేక ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసినా నష్టం తప్ప లాభం ఏమి ఉంటుందని అంటున్నారు. మొత్తానికి కవిత రాజకీయం అంతా సోషల్ మీడియాలో హైప్ కోసం అన్నట్లుగానే ఉందని కామెంట్స్ వస్తున్నాయి.

# ఎలివేటెడ్ కారిడార్లకు బ్రేక్..



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాల వైపు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టులకు భూసేకరణ సమస్య అడ్డంకిగా మారింది. సర్కార్ నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయాలంటే ఇప్పటికే నిర్మాణ పనులు వేగం పుంజుకోవాల్సి ఉండగా.. డిఫెన్స్, ప్రైవేటు భూములు పూర్తిస్థాయిలో హెచ్ఎండీఏకు అందకపోవడంతో పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు. సికింద్రాబాద్ ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఎన్‌హెచ్-44లోని డెయిరీఫాం వైపు 5.40 కిలోమీటర్ల మేర ఒక ఎలివేటెడ్ కారిడార్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ వైపు 18.5 కిలోమీటర్ల మేర మరో కారిడార్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఉత్తర తెలంగాణ వైపు వెళ్లే ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడం, ప్రయాణ సమయాన్ని కుదించడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం. అయితే రెండు కారిడార్లకూ రక్షణశాఖతో పాటు ప్రైవేటు భూములు అవసరం కావడంతో భూసేకరణ, అప్పగింత ప్రక్రియ కీలకంగా మారింది. ప్యారడైజ్?ఎన్‌హెచ్-44 డెయిరీఫాం కారిడార్ మొత్తం 5.40 కిలోమీటర్లలో 3.20 కిలోమీటర్ల మేర రక్షణశాఖ భూములపై నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇందులో సుమారు రెండు కిలోమీటర్ల మేర భూమిని రక్షణశాఖ హెచ్ఎండీఏకు అప్పగించింది. దీంతో ఆ ప్రాంతంలో పనులు క్రమంగా వేగం పుంజుకుంటున్నాయి. ఇంకా సుమారు ఒక కిలోమీటర్ పరిధిలో రక్షణ భూముల అప్పగింత పూర్తి కావాల్సి ఉంది. ఈ కారిడార్‌లో మరో 1.6 కిలోమీటర్ల పరిధిలో ప్రైవేటు భూములు అవసరం ఉంది. భూముల సమీకరణ ప్రక్రియ పూర్తయినప్పటికీ అవార్డు పాస్ చేయాల్సిన ప్రక్రియ మిగిలి ఉంది. మరోవైపు రక్షణశాఖ భూముల్లో రక్షణ గోడల నిర్మాణం చేపడుతున్నారు. దీంతో కారిడార్ పనులు దశలవారీగా ముందుకు సాగుతున్నాయి. ప్యారడైజ్ శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్ విషయంలో మాత్రం పరిస్థితి వేరుగా ఉంది. మొత్తం 18.5 కిలోమీటర్ల ప్రాజెక్టులో 9.813 కిలోమీటర్ల మేర రక్షణశాఖ భూములు అవసరం. ఇందులో సుమారు 7.5 కిలోమీటర్ల భూమికి క్లియరెన్స్ లభించింది. మిగిలిన భూముల విషయంలో ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కారిడార్‌లో ప్రైవేటు భూముల సేకరణ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు కానీ మోసపూరిత హామీలు అమలు చేయాలి



**గజ్వేల్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

గజ్వేల్ పట్టణం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మోసపూరిత 420 హామీలను, అమలు కాని 6గ్యారెంటీలను ప్రజలకు తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసాలను ఎండగడుతూ గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి ఇంద్ర పార్క్ చౌరస్తా మీదుగా వరకు ర్యాలీ నిర్వహించి దుకాణ సముదాయాలకు, చిరు వ్యాపారస్తులకు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ దుకాణదారులకు, గజ్వేల్ బస్టాండ్ లోని ప్రయాణికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క ప్రజలకు బాకీ పడ్డ కాంగ్రెస్ బాకీ కార్డులను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేసిన గజ్వేల్ నియోజకవర్గశీ లో బి ఆర్ యస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రజలకు బాకీ కార్డులు పంపిణి చేస్తూ రేవంత్ రెడ్డి మోసపూరిత వగ్దానాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ హామీల కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లు అమలు చేయాలి

**ఎన్నికల్లో గ్యారంటీ ప్రాకారం ఇవ్వాల్సిన కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ**

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా

ములుగు మండలం 100రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి 1000 రోజుల పాలనా అయిన ఇచ్చిన అమిలు అమలు కాని అమిల పై బాకీ కార్డుల పంపిణీలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాఅధ్యక్షులు జుబేర్ పాషా బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీటీసీ జయమ్మ అర్జున్ గౌడ్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ భూపాల్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి కొమ్ము నవీన్ కుమార్ సర్పంచ్ తిగుల కనకయ్య శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు లింగ రెడ్డి హరిబాబు శ్రీనివాస్ గౌడ్ మహిళా నాయకురాలు అక్షిత రెడ్డి సర్పంచులు మాజీ సర్పంచ్ లు ఉప సర్పంచ్లు వార్డు మెంబెర్స్ నాగేష్ ఆసిప్ పంతులు మరియు సీనియర్ నాయకులు కుమ్మరి బాలరాజ్ శంకరప్ప తిగుళ్ళ క్రిష్ణ సాధుల శంకర్ మహేష్ యాదవ్ దాసరి కనక కెష్ వై చంద్ర శేఖర్ సుదర్శన్ బంగ్లా గణేష్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు చివరి అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా



జగదేవ్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జగదేవ్‌పూర్‌లో పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం వివిధ కోర్సుల్లో అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి చాందీ కుమారి తెలిపారు. కళాశాలలో, ఎంపీసీ , బై పి సి , సి ఈ సి హెచ్ ఈ టి కోర్సులతోపాటు ఈ సంవత్సరం ఎంపీహట?వ్ కోర్స్ అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి కలిగిన పరిసర ప్రాంతాల విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ గారు సూచించారు. అడ్మిషన్లకు సెప్టెంబర్ 7వ తేదీ వరకు గడువు ఉన్నందున, విద్యార్థులు ఆలస్యం చేయకుండా కళాశాలను సంప్రదించి తమకు నచ్చిన కోర్సులో ప్రవేశం పొందాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు మంచి అవకాశం లభిస్తుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. పరిసర గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి పెద్ద సంఖ్యలో అడ్మిషన్లు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విజయ్ కుమార్, శ్రీలత, శ్రీనివాస్ చారి, శ్రీధర్, శేఖర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాము ఆఫీసర్ మోహన్ దాస్, శ్రీనివాసరావు, స్వామి, సతీష్, ప్రకాష్, శ్రేయ, మేఘన, వెంకటస్వామి సాయి ప్రసాద్ పద్మ తదితర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌ను అస్థిర పనిచేందుకు కుట్ర.

**న్యూఢిల్లీ :** మన దేశానికి పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జెన్‌జీ ఉద్యమాలు రెజీమ్ చేంజ్ తీసుకొచ్చాయి. భారత్‌లో కూడా అలాంటి మార్పులు కావాలనే వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లలో ప్రభుత్వ మార్పులు, తిరుగుబాటు ఉద్యమాలతో పాలనా వ్యవస్థలు బలహీనపడ్డాయి. సామాజిక అసమతుల్యత పెరిగింది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సహాయక చర్యలు, అంతర్జాతీయ సహకారం సమర్థవంతంగా నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. నేపాల్‌లో ఇటీవలి వరదల సమయంలో సహాయం అందించడంలో విఫలతలు కనిపించాయి. పాలనా అనుభవం, సంస్థాగత సామర్థ్యం లోపం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వ మార్పుతో రాదు.. సుస్థిర వ్యవస్థలు, బాధ్యతాయుత పాలన అవసరం అని ఈ అనుభవాలు చెబుతున్నాయి. భారత్‌లో సాపేక్షంగా స్థిరమైన ప్రభుత్వం, సంస్థాగత నిర్మాణం ఉన్నాయి. అయినప్పటికీ కొన్ని వర్గాలు పాలకుల మార్పును లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. దేశం అస్థిరపడితే ప్రాంతీయ శక్తులు, ముఖ్యంగా చైనా లాంటి దేశాలు లాభపడతాయనే అంచనాలు కొందరిలో ఉన్నట్లు చర్చలు జరుగుతున్నాయి. కొన్ని శక్తులు విదేశీ ప్రభావాలకు లోనై దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, లెబనాన్‌లాంటి అస్థిర దేశాల నమూనాను భారత్‌పై ప్రయోగించాలనే ఆలోచనలు ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు ఇందులో భాగంగా కనిపిస్తున్నాయిఎన్నికల సమయంలో లేదా అంతర్జాతీయ సదస్సులు జరుగుతున్నప్పుడు రైతు ఉద్యమాలు, సరిహద్దు ఆందోళనలు వంటివి తీవ్రరూపం దాల్చిన ఉదాహరణలు ఉన్నాయి. ఇప్పుడు బ్రిక్స్ వంటి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొత్త ఉద్యమాలు ప్రారంభం కాబోతున్నాయనే చర్చలు ఉన్నాయి. చిన్న సంఘటనలను పెద్దవిగా చిత్రీకరించి, వాటిని దేశవ్యాప్త అశాంతికి కారణంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నట్లు కనిపిస్తోంది. బిహార్‌లో జరిగిన ఒక ఘటనను అతిగా ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలు దీనికి ఉదాహరణ. ఇలాంటి ప్రచారాలు సమాజంలో అప్రమత్తతను తగ్గించి, అవాస్తవాలను నిజాలుగా చూపే ప్రమాదం

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com